


# విజయభాను





విశాఖపట్నం, సోమవారం 01-01-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 109 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## రాజకీయాల్లోకి వస్తున్నా..

- దేశ రాజకీయాలు భ్రష్టుపట్టాయి
- అందుకే ప్రక్షాళన అవసరం
- పదవికోసం రాజకీయాల్లోకి రావడంలేదు
- వచ్చే ఎన్నికల్లోగా కొత్త పార్టీ స్థాపిస్తా
- 234 స్థానాల్లోనూ పోటీ చేస్తా
- అభిమానులతో ప్రకటించిన తలైవా -- వార్త 2లో



## సరికొత్త భారతావని ఆవిష్కృతం కావాలి

### నూతన వత్సర శుభాకాంక్షలు

### మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

దిల్లీ: కొత్త ఏడాదిన 18వ ఏట అడుగు పెడుతూ ఓటు హక్కును పొంద బోతున్న యువతకు ప్రధాన మంత్రి నరేంద్ర తరువాయి 2లో



పాఠకులకు, ప్రకటనకర్తలకు
ఏజెంట్లకు, అభిమానులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018 -- ఎడిటర్













# రాజకీయాల్లోకి వస్తున్నా..

## దేశ రాజకీయాలు భ్రష్టుపట్టాయి
## ప్రక్షాళన అవసరం
## పదవికోసం రాజకీయాల్లోకి రావడంలేదు
## వచ్చే ఎన్నికల్లోగా కొత్త పార్టీ స్థాపిస్తా
## 234 స్థానాల్లోనూ పోటీ చేస్తా
## అభిమానులతో సమావేశంలో తలైవా



చెన్నై: రాజకీయ రంగ ప్రవేశంపై కొన్నాళ్లుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తమిళ సూపర్‌స్టార్ రజనీ కాంత్ తెరదించారు. తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. చెన్నైలో అభిమానులతో సమావేశమైన రజనీ రాజకీయ రంగ ప్రవేశంపై స్పష్టత ఇచ్చారు.

దేశ రాజకీయాలు భ్రష్టు పట్టిపోయాయని... వాటిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లోగా కొత్త పార్టీ స్థాపిస్తానని, తమ పార్టీ 234 స్థానాల్లోనూ పోటీ చేస్తుందని తెలిపారు. డబ్బు, పదవి ఆశతో మాత్రం రాజకీయాల్లోకి రావడం లేదన్నారు.

ప్రస్తుతం రాజ్యం ఏలుతున్న పార్టీలు ప్రజలకు దోచుకుంటున్నాయి. నేనురాజకీయాల్లోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మూడేళ్లలోనే రాజీనామా చేస్తాను. నేను ఏర్పాటు చేయబోయే పార్టీ నిజం, పని, అభివృద్ధి అనే మూడు మంత్రాలతో నడుస్తుంది. ప్రస్తుతం ఉన్న వ్యవస్థ చెడిపోయింది. తమిళనాడు రాష్ట్రం గురించి ఇతర రాష్ట్రాలు హేళన చేసి మాట్లాడుతున్నాయి. రాజకీయాల్లోకి రావాలన్న నిర్ణయం నేను ఇప్పుడు తీసుకోకపోతే పెద్ద తప్పు చేసినవాడినవుతాను. ప్రజాస్వామ్యం పేరిట కొందరు రాజకీయ నాయకులు ప్రజలను దోచుకుంటున్నారు. రాజకీయాలు నాకు కొత్తేం కాదు. 1996లోనే నేను రాజకీయాల్లో ఉన్నాను అన్నారు.

***కండక్టర్ నుంచి కాలా రజనీ వరకూ..***

వెండితెరపై ఆయనది చెరగని ముద్ర. ఆయన స్టైల్‌గా నడిచి వచ్చినా చాలు థియేటర్లు దద్దరిల్లిపోతాయి. ఆన్‌స్క్రీన్‌పై సూపర్‌స్టార్ అయిన రజనీకాంత్ ఒక్కసారి పేకప్ చెప్పి.. మేకప్ తీసేస్తే అతి సామాన్యుడు. ఎందుకంటే నిజ జీవితంలో నటించడానికి నాకెవరూ డబ్బులు ఇవ్వరుగా.. అంటూ నవ్వుతూ చెబుతారు. గత కొద్దికాలంగా తమిళ రాజకీయాలలోనే కాదు.. యావత్ దేశ రాజకీయాల్లో కూడా రజనీ రాజకీయ ప్రవేశం గురించి విపరీతంగా చర్చ జరుగుతుంది. రాజకీయాల్లోకి ఎప్పుడు వస్తారు? అని అడిగినప్పుడల్లా ఆయన చెప్పే సమాధానం.. దేవుడు శాసిస్తే.. అంటూ చేతులు ఆకాశానికి చూపుతుండేవారు. కానీ 2017 చివరి రోజు తన రాజకీయ రంగ ప్రవేశం గురించి స్పష్టత ఇచ్చి అందరి అనుమానాలనూ పటాపంచలు చేశారు. దేశ రాజకీయాలు భ్రష్టు పట్టిపోయాయి. వాటిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లోగా కొత్త పార్టీ స్థాపిస్తా. 234 స్థానాల్లోనూ పోటీ చేస్తా. డబ్బు, పదవి ఆశతో మాత్రం రాజకీయాల్లో నేను రావడం లేదు అంటూ అభిమానులతో ఆదివారం జరిగిన సమావేశంలో వెల్లడించారు. అతి సామాన్యుడిగా జీవితాన్ని ప్రారంభించి రజనీ.. అశేషంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. ఇదంతా కేవలం ఒక్కరోజులో వచ్చింది కాదు.. ఎన్నో ఏళ్ల శ్రమ, కృషి ఫలితం..

రజనీకాంత్ 1950 డిసెంబరు 12న జన్మించారు. ఆయన పూర్తి పేరు శివాజీ రావ్ గైక్వాడ్ తల్లిదండ్రులు మహారాష్ట్రకు చెందిన వారు. తండ్రి పోలీస్ కానిస్టేబుల్. బెంగళూరులో నివసించేవారు. శివాజీ ఐదేళ్ల ప్రాయంలో తల్లిని పోగొట్టుకున్నారు. అక్కడి నుంచి కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడింది. అదే సమయంలో శివాజీ పలు ఉద్యోగాలు చేశారు. చివరకు కర్ణాటక ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో కండక్టర్‌గా ఉద్యోగం చేశారు. అదే ఆయన కెరీర్‌కు మలుపు తిప్పడానికి తొలిమెట్టు అయింది. బస్సు కండెక్టర్‌గా శివాజీ టికెట్లు ఇచ్చే విధానం.. ప్రయాణికులను పలకరించే తీరు అందరినీ ఆకట్టుకునేవి. శివాజీ కండక్టర్‌గా ఉన్న బస్సు ఎక్కేందుకు ప్రయాణీకులు ఆసక్తి చూపేవారంటే అతిశయోక్తి కాదేమో. టికెట్లు కట్ చేయటం.. చిల్లర ఇవ్వడం.. విజిల్ వేయడం ఏదైనా సరే శివాజీ స్టైల్‌గా చేసేవారు. అదే సమయంలో అప్పుడప్పుడూ నాటకాలు వేస్తూ ఉండేవారు. ఒకసారి దుర్యోధనుడి పాత్రలో శివాజీని చూసిన ఆయన స్నేహితుడు మంత్రముగ్ధుడైపోయాడు. శివాజీ ఇక్కడ ఉండాల్సి వాడు కాదంటూ సినిమాల్లో ప్రయత్నించమని, గొప్ప నటుడివి అవుతావంటూ డబ్బులిచ్చి మరీ మద్రాసు పంపారు. అలా మద్రాసు చేరిన శివాజీ మద్రాసు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో చేరి నటనకు మెరుగులు దిద్దుకున్నారు.

శివాజీ నుంచి రజనీకాంత్‌గా...

ఓ స్టేజ్‌పై శివాజీ నటనను చూసిన దర్శకుడు కె.బాలచందర్ అపూర్వరాగంగళ్ చిత్రంలో తొలి అవకాశం ఇవ్వడమే కాదు.. మరో మూడు చిత్రాల్లో నటించేందుకు ఒప్పందం చేసుకున్నారు. అప్పుడు శివాజీగా ఉన్న పేరును రజనీకాంత్‌గా మార్చారు బాల చందర్. తొలినాళ్లలో ప్రతినాయకుడిగా రజనీ స్టైల్‌కు అభిమానులు ఫిదా అయిపోయారు. అక్కడి నుంచి కథానాయకుడిగా ఎదిగి, భారతీయ చిత్ర పరిశ్రమపై చెరగని ముద్రవేశారు. దళపతి, ముత్తు, అరుణాచలం, నరసింహా, శివాజీ, రోబో చిత్రాలు రజనీని అంతర్జాతీయ నటుడిని చేశాయి.

96 నుంచి రాజకీయాల్లో కీలకశక్తిగా..

రజనీకాంత్ ఇప్పుడేమీ కొత్తగా రాజకీయాల్లో రాలేదు. అదే విషయాన్ని రజనీ కూడా చెప్పారు.. తాను 1996లోనే రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. అప్పట్లో ఆయన చేసిన ప్రకటన సంచలనం సృష్టించింది. జయలలిత సీఎం అయితే తమిళనాడు రాష్ట్రాన్ని దేవుడు కూడా రక్షించలేడు అంటూ ఆయన చేసిన ప్రకటన పెను సంచలనం సృష్టించింది. డీఎంకే-జీకే మూపనార్ నేతృత్వంలోని తమిళ మానిల కాంగ్రెస్ కలిసి ఆ నాటి ఎన్నికల్లో పోటీ చేసి, భారీ మెజార్టీని సొంతం చేసుకున్నాయి. అయితే ఆ తర్వాత రజనీ అంతగా ప్రభావం చూపలేకపోయారు. 1998 ఎన్నికల్లో రజనీ భాజపా మద్దతుగా నిలిచారు.అయితే బహిరంగంగా మద్దతు ప్రకటించలేదు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలకు గానూ డీఎంకే-భాజపా కూటమి 9 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. అనంతరం ఏ పార్టీకి మద్దతు ప్రకటించకుండా మౌనంగా ఉండిపోయారు. ఆయనను తమ వైపునకు తిప్పుకునేందుకు భాజపా, కాంగ్రెస్‌లు తీవ్రంగా కృషి చేసినా లాభం లేకపోయింది.

ఇప్పుడు రజనీకాంత్ రాజకీయాల్లో వస్తున్నట్లు ప్రకటించారు. కొత్త పార్టీని స్థాపిస్తానని వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 234 స్థానాల్లోనూ పోటీ చేస్తానన్నారు. 2016లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దివంగత ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలోని అన్నాడీఎంకే 150 స్థానాలను కైవశం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆమె మరణాంతరం అనేక అనూహ్య పరిణామాల నేపథ్యంలో పన్నీర్‌సెల్వం.. ఆ తర్వాత ఇప్పుడు కె.పళనిస్వామి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మళ్లీ 2021లో రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సుమారు మూడేళ్ల సమయం ఉంది.

మరి రజనీ ప్రభావం ఏ మేర ఉంటుందో తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే. చూద్దాం! ప్రస్తుతానికి దేవుడు శాసించాడు.. రజనీ పాటించాడు.

సరైన సమయమిదే..

రజనీకాంత్ తమిళ రాజకీయాల్లో ప్రవేశించడానికి ప్రస్తుతం సమయం సరైనదేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జయలలిత కన్నుమూసిన అనంతరం అన్నాడీఎంకేలో అంతటి ప్రజాకర్షణ గల నేత ఎవరూ లేరు.అదే సమయంలో డీఎంకే అగ్రనేత కరుణానిధి వయోభారంతో క్రియాశీలకంగా వ్యవహరించ లేకపోతున్నారు. ఆయన కుమారుడు స్టాలిన్ అన్నీతానై వ్యవహరిస్తున్నారు. తాజాగా జరిగిన ఆర్కేనగర్ ఉప ఎన్నికలో శశికళ మేనల్లుడు దినకరన్ స్వతంత్ర అభ్యర్థిగా భారీ విజయం సాధించడంతో రాష్ట్రంలో రాజకీయంగా సంచలనం సృష్టించింది. ఈ సమయంలో నిజాయితీపరుడిగా పేరొందిన రజనీకాంత్ రాష్ట్ర రాజకీయాల్లోకి ప్రవేశించడం ద్వారా ద్రవిడ రాజ్కీయాల పునర్‌వె%భవం వె%పు పయనించే అవకాశముందని ఆయన అభిమానులు ఆశాభావంతో ఉన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## సరికొత్త భారతావని ఆవిష్కృతం కావాలి

మోదీ అభినందనలు తెలిపారు. ఈ ఏడాదిలో చివరి రోజున మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ అంశాల గురించి ప్రస్తావించారు. దేశ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 21వ శతాబ్దంలో పుట్టిన వాళ్లు 2018, జనవరి 1న ఓటు హక్కుకు అర్హత సాధిస్తారు. భారతీయ ప్రజాస్వామ్యం కొత్త ఓటర్లను ఆహ్వానిస్తోంది. దేశం కులతత్వం, మతతత్వం, ఉగ్రవాదం, అవినీతి, పేదరికం వంటి సమస్యల నుంచి విముక్తి పొందాలి. అప్పుడే సరికొత్త భారతావని ఆవిష్కృతమవుతుంది అని మోదీ అన్నారు.

మన్‌కీ బాత్‌లో మోదీ మాట్లాడినవి ఆయన మాటల్లోనే..

మీతో మాట్లాడుతున్నప్పుడే ఓ ఆలోచన వచ్చింది. భారత్‌లోనే ప్రతీ జిల్లాలో మాక్ పార్లమెంట్‌ను నిర్వహిస్తే ఎలా ఉంటుంది? ఇది ఆగస్టు 15లోపు చెయ్యాల్సిందిగా కోరుతున్నా.

ఇటీవలే నేను అంజుమ్ బషీర్ ఖాన్ ఖట్టక్ గురించి విన్నాను. గతంలో అతడు పూర్తిగా ద్వేషం, ఉగ్రవాద భావాలతో నిండిపోయి ఉన్న వ్యక్తి. కానీ ఇప్పుడు కశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ ఎగ్జామినేషన్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. నేడు అతడు జమ్ముకశ్మీర్‌కి మాత్రమే కాదు.. భారత్‌కే స్ఫూర్తిగా నిలిచాడు.

గత వారం నేను జమ్ముకశ్మీర్‌కు చెందిన కొంతమంది యువతులను కలిసే అవకాశం వచ్చింది. వాళ్ల కలల మీద వారికున్న ఉత్సాహం, వాటిని నెరవేర్చుకోవాలని వాళ్లు పడుతున్న తాపత్రయం చూసి ఆశ్చర్యపోయాను.

జనవరి 4 నుంచి మార్చి 10 వరకు స్వచ్ఛతా సర్వేను నిర్వహిస్తున్నాం. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత స్థాయిలో సాధించిన విజయాల గురించి ఇందులో ప్రస్తావించనున్నారు.

ముస్లిం మహిళలకు ఎట్టకేలకు స్వాతంత్ర్యం లభించింది. ఎన్నో ఏళ్లుగా వాళ్లు అనుభవిస్తున్న బాధలకు ముమ్మారు తలాక్ వ్యతిరేకంగా తీసుకొచ్చిన బిల్లు ద్వారా విముక్తి లభించింది. ఇది వారి విజయం.

ముస్లిం మహిళలు హజ్ యాత్రకు వెళ్లాలంటే.. తప్పకుండా మగవారి తోడుతోనే వెళ్లాల్సి ఉందనే విషయం నా దృష్టికి వచ్చింది. ఒకవేళ వారి వెంట పురుషులు లేకపోతే.. హజ్ యాత్రకు వెళ్లనిచ్చేవారు కాదు. కానీ ప్రస్తుతం ఆ విధానం మారింది. ఈ ఏడాది హజ్ యాత్రకు పురుషుడి తోడు లేకుండా వెళ్లేందుకు దాదాపు 1300 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు.

2018 గణతంత్ర వేడుకలకు ఆసియా దేశాలకు చెందిన పది మంది అధినేతలు ప్రత్యేక అతిథులకుగా హాజరవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

# డీజీపీగా మాలకొండయ్య

## సాంబశివరావుకు వీడ్కోలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి మాలకొండయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీ సాంబశివరావు నుంచి మధ్యాహ్నం 12.15 గంటలకు మాలకొండయ్య బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ ఎండీగా ఉన్న ఆయన్ని ప్రభుత్వం డీజీపీగా నియమించింది. నూతన డీజీపీకి ఐపీఎస్ అధికారులు, ఇతర సీనియర్ అధికారులు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు.

***డీజీపీ సాంబశివరావుకు వీడ్కోలు***




పదవీ విరమణ చేసిన ఆంధ్రప్రదేశ్ డీజీపీ సాంబశివరావుకు పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆరో బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన పరేడ్‌కు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది సహా నూతన డీజీపీ మాలకొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు దళాల గౌరవ వందనాన్ని డీజీపీ స్వీకరించారు.

ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ.. నా 33ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా. విధి నిర్వహణలో ఎవరినీ ఎప్పుడూ ఇబ్బందులకు గురి చేయలేదు. నాకు చదువు చెప్పిన గురువులకు పాదాభివందనాలు సమర్పిస్తున్నా. పాఠశాల విద్య అభ్యసించే సమయంలో గురువు రామకృష్ణ ప్రోద్బలంతో నాలో ఉన్న సామర్థ్యం గుర్తించా. మొట్టమొదటి సారిగా బెల్లంకొండలో ఏఎస్పీగా విధుల్లో చేరా. ఉమేష్ చంద్ర, వ్యాస్ త్యాగాలు పోలీసులు మరువలేనివి. తీవ్రవాద సమస్య తీవ్రంగా ఉన్న కాలంలో ఎంతోమంది పోలీసులు ప్రాణాలు పణంగా పెట్టారు. దేశస్థాయిలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కోవడంలో ఏపీ పోలీసులు ప్రత్యేక మార్క్ సంపాదించారు. నా మీద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకం ఉంచి కట్టబెట్టిన ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వహించా అన్నారు.

పదవీ విరమణ చేస్తున్న సాంబశివరావు చాలా నిబద్ధత కలిగిన వ్యక్తి అని నూతన డీజీపీ ఎం.మాలకొండయ్య కొనియాడారు. రాష్ట్ర శాంతి భద్రతల విషయంలో సాంబశివరావు సలహాలు, సూచనలు తీసుకుంటానని, ఆయన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సంపూర్ణంగా గడపాలని దేవుడిని కోరుకుంటున్నట్లు నూతన డీజీపీ ఆకాక్షించారు.

# డ్రగ్స్ కేసులో కెల్విన్‌కు బెయిల్

## చర్లపల్లి జైల్ నుంచి విడుదల
## నాపై ఆరోపణలన్నీ అవాస్తవం

హైదరాబాద్: మాదక ద్రవ్యాల కేసులో నిందితుడు కెల్విన్‌కు బెయిల్ మంజూరైంది. హైదరాబాద్ నాంపల్లి కోర్టు కెల్విన్‌కు బెయిల్ మంజూరు చేసింది.

ఉదయం చర్లపల్లి జైలు నుంచి కెల్విన్ విడుదలయ్యాడు. ప్రసారమాధ్యమాల్లో తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్న కెల్విన్ ఇక నుంచి మంచి జీవితాన్ని గడుపుతానని వెల్లడించారు.

ఈవెంట్ మేనేజరుగా పనిచేసిన కెల్విన్‌కు అంతర్జాతీయ, గోవా డ్రగ్స్ ముఠాలతో సంబంధాలున్నాయని, టాలీవుడ్‌లోని పలువురు ప్రముఖులకు మాదక ద్రవ్యాలు సరఫరా చేశాడనే ఆరోపణలతో తెలంగాణ ఎక్సైజ్ అధికారులు ఆరు నెలల క్రితం అతన్ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# అతనే అసలైన బాహుబలి





హైదరాబాద్: పై ఫొటోలో కన్పిస్తున్న వ్యక్తిని చూశారా? ఓ ఏనుగు పిల్లను ఎంత జాగ్రత్తగా తీసుకెళుతున్నాడో. ఈ ఒక్క ఫొటోతో అతను హీరో అయిపోయాడు. ఇతని పేరు శరత్‌కుమార్. తమిళనాడులో ఫారెస్ట్ గార్డుగా పనిచేస్తున్నాడు. ఇటీవల అతను గార్డుగా పనిచేస్తున్న అడవిలో ఓ ఏనుగు పిల్ల గుంతలో పడిపోయింది. దాంతో ఆ పిల్ల తల్లి అడవి సమీపంలో ఉన్న రహదారిపైకి వచ్చి వాహనాలను ఆపేసింది. కొందరు వ్యక్తులు దాన్ని అడవిలోకి తరిమేందుకు యత్నించగా గుంతలో పడి ఉన్న ఏనుగు పిల్ల కంటపడింది. వెంటనే వారు గార్డుకు సమాచారం అందించడంతో కుమార్ ఏనుగు పిల్లను కాపాడేందుకు వెళ్లాడు.

తిండి లేక నీరసించిపోయిన ఆ పిల్లను భుజాలపై మోసుకుని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించాడు. అతను పిల్లని ఎత్తుకుని తీసుకెళుతున్న ఫొటో సోషల్ మీడియాలోకి రావడంతో వైరల్‌గా మారింది. అందరూ తన కంటే బరువుగా ఉన్న ఏనుగు పిల్లను ఎలా మోసుకెళ్లావు అని ప్రశ్నిస్తున్నారని కుమార్ తెలిపాడు. తాజాగా ఈ ఫొటోపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ట్విటర్ ద్వారా స్పందించారు. ఇతనే అసలైన బాహుబలిఅంటూ ఫొటోను పోస్ట్ చేశారు.

# పుల్వామాలో ఉగ్రదాడి

## నలుగురు జవాన్లు మృతి



శ్రీనగర్: దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో సీఆర్‌పీఎఫ్ శిక్షణా కేంద్రంపై ఉగ్రవాదులు దాడికి దిగారు. పాకిస్థాన్‌కు చెందిన జైషే-ఈ-మహ్మద్‌కు చెందిన ఉగ్రవాదులు భధ్రతా బలగాలపై గ్రనేడ్లతో దాడి చేసి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. వారి దాడిని సీఆర్‌పీఎఫ్ బలగాలు ధీటుగా ఎదుర్కొన్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు జవాన్లు అమరులయ్యారు. మరో ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. గాయపడిన జవాన్లను చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

శిక్షణా శిబిరం నుంచి మరో ఆరుగురు జవాన్లు సురక్షితంగా బయటపడ్డారు. మృతుల్లో కానిస్టేబుల్ సైపుద్దీన్ సాజ్ ఉన్నట్లు సీఆర్‌పీఎఫ్ వెల్లడించింది. అవంతి పోరా ప్రాంతంలోని లెత్‌పోరాకు సమీపంలోని 185వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ కేంద్రంపై ఆదివారం తెల్లవారుజామును 2.10 నిమిషాల ప్రాంతంలో మిలిటెంట్లు దాడికి దిగారు.

దాదాపు పదకొండు గంటల పాటు ఇరువైపుల భీకరంగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఏడాది ఆగస్టులో పుల్వామాలో ఇలాంటి దాడే చోటుచేసుకుంది. ఉగ్రవాదులు జిల్లా పోలీస్ కాంప్లెక్స్‌ను లక్ష్యంగా చేసుకొని దాడికి దిగారు. ఈ దాడిలో ఎనిమిది మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

# ద్రవిడ్ వల్లే టీమిండియాలోకి వచ్చా




దిల్లీ: టీమిండియాలో సారథి విరాట్ కోహ్లీ స్థానానికి తప్ప అందరికీ పోటీ ఉంది. ఒకరు పోతే మరొకరు జట్టులోకి దూసుకొస్తున్నారు. అందివచ్చిన అవకాశాలను ఒడిసిపడుతున్నారు. గాయపడి దూరమైన వారు తిరిగి జట్టులోకి వస్తామో రామో అని సందేహపడేలా ప్రదర్శనలు ఇస్తున్నారు. ఐతే యువ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు మాత్రం ఆ సంకట పరిస్థితి లేదు! భారత్ ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పేస్ బౌలర్ ఆల్‌రౌండర్‌గా అతను గుర్తింపు పొందడమే కారణం. భారత్-ఏ కోచ్ రాహుల్ ద్రవిడ్ సిఫార్సు వల్లనే పాండ్య భారత జట్టులోకి దూసుకొచ్చాడు.

పాండ్య ఎదుగుదలలో, మానసిక పరిణతి సాధించడంలో ద్రవిడ్ పాత్ర ఎంతైనా ఉంది. హార్దిక్ తన సామర్థ్యంతో జట్టులోకి వచ్చాడు. అతడు చక్కని ప్రదర్శనలు ఇవ్వగలడు. బృందంలో ఎక్స్ ఫ్యాక్టర్‌గా కనిపిస్తాడు. భారత జట్టులో ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఉంటే పోటీ మరోలా ఉంటుంది. పేసర్, స్పిన్నర్‌గా జట్టులో ఉంటే చాలా కష్టం. దేశంలో చాలా మంది ఉన్నారు. అదే మీరు ఫాస్ట్ బౌలర్ ఆల్‌రౌండర్ అయితే ఆ ప్రత్యేకతే వేరు అని ద్రవిడ్ అన్నారు.

అంతకుముందు సెలక్షన్ కమిటీతో సమావేశం అయినప్పుడు ఏం జరిగిందో ద్రవిడ్ వివరించాడు. నేను భారత్-ఏ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు భవిష్యత్తు కోసం ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌ను వెతకాల్సిన ఆవశ్యకత ఉంది. విజయ్ శంకర్, స్టువర్ట్ బిన్నీ ఆ పాత్రలు పోషించారు. శంకర్ గాయపడటంతో హార్దిక్ పాండ్యకు అవకాశం వచ్చింది. ఆస్ట్రేలియా సిరీస్‌లో అవకాశాన్ని రెండు చేతులా ఒడిసిపట్టాడు. వేగంగా బౌలింగ్ చేయడమే కాకుండా అందంగా బ్యాటింగ్ చేశాడు. బ్రిస్బేన్ టెస్ట్‌లో 46 పరుగులకే 6 వికెట్లు తీయడమే కాకుండా బ్యాటింగ్‌లో 79 పరుగులు చేశాడు. అలా టీమిండియాకు ఎంపికయ్యాడు అని ద్రవిడ్ పేర్కొన్నారు.

# ధాన్యం అక్రమ రవాణాను అడ్డుకున్న అధికారులు

మాచ్‌ఖండ్ : మల్కాన్‌గిరి జిల్లా పరిధిలోని కొత్త మెట్ట వద్ద తవుడు బస్తాల మధ్య ధాన్యం అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలను పౌరసరఫరా అధికారులు పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కొందరు వ్యాపారులు తవుడు బస్తాల మధ్య ధాన్యం బస్తాలను కలిపి ఆంధ్రకు తరలించడానికి పన్నాగాన్ని అధికారులు భగ్నం చేశారు. తవుడు బస్తాల మధ్య 319 బస్తాలను తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు.

# జిల్లా సౌభాగ్యం వెల్లివిరియాలి


## మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

విజయనగరం: భూగర్భ గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ. రంగారావు విజయనగరం జిల్లా వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు నిండాలని కోరుకున్నారు. జిల్లా సౌభాగ్యం మరింతగా వెల్లువిరియాలని ఆశించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశీ అనంతరం మీడియా తో మంత్రి సుజయ్ మాట్లాడారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని వెనుకబడిన జిల్లా అనే ముద్ర లేకుండా చేయాలనే తలంపుతో ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం పనిచేస్తోందని మంత్రి అన్నారు.

నాణ్యమయిన విద్య వైద్యం అందరికి చేరుబాటు చేయటంలో సత్ఫలితలు సాధిస్తున్నామని చెప్పారు. సాగునీరు ప్రతి ఎకరానికి అందించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు కల సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి సాధించేందుకు పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణలో కొనసాగుతున్నాయని త్వరలో అందుబాటులోకి వస్తాయని అన్నారు.

జిల్లాలో గిరిజన యూనివర్సిటి పనులు ప్రారంభం కావటం శుభపరిణామని అన్నారు. వెటర్నరీ కళాశాల, ఉద్యానవన కళాశాల పనులు త్వరలో ప్రారంభమౌతాయని వచ్చే ఏడాది నుంచి ప్రవేశాలు చేపడతామని స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులకు త్వరలో శంఖుస్థాపన చేస్తామని అన్నారు. జిల్లాలో మూలపడ్డ ఫెర్రో ఎల్లోయిస్ పరిశ్రమలు తెరిపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కు దక్కుతుందని అన్నారు. అన్ని రంగాల్లో జిల్లా ప్రగతి నూతన సంవత్సరం లో మరింతగా సాధిస్తుందని ఆకాంక్షించారు. 2017 కు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం చెబుతున్నానని మంత్రి సుజయకృష్ణ రంగారావు తెలిపారు.

## ఖురాన్ కంఠస్థ ప్రతిభ పోటీలు ...



కంచరపాలెం : రాష్ట్ర స్థాయిఖురాన్ కంఠస్థ ప్రతిభ పోటీలు ఎన్.ఏడీ కూడలి వద్ద నున్న మస్జిద్ తహసీన్ లో ఆదివారం ఉదయం నిర్వహించారు . యునైటెడ్ ఫోరమ్ ఖురానిక్ స్టూడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రముఖ న్యాయవాది కోస్తాఆంధ్ర యోధుల సంఘం కన్వినర్ ఐ.ఎం .అహ్మద్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఖురాన్ , సర్టిపిఫికేట్స్ తో పాటుగా నగదు బహుమతులు ప్రదానం చేసారు .

ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ ఖురాన్ లో మానవుని జీవనశైలి ఎలావుండాలి. నైతికంగా న్యాయంగా ఇహపర లోక సౌపల్యంకై స్పష్టమైన మార్గం ధర్మ శాస్త్రం మానవ జీవిత పరమార్గమన్నారు . స్పష్టమైన అవగహన ఖురాన్ పవిత్ర గ్రంథంలో గ్రంథ యావత్ మానవాళికి అని ఇది కేవలం ముస్లిం సమాజం కోసం కాదన్నారు . రాష్ట్ర పరిదిలో వివిధ జిల్లాల మస్జిద్ లో నిర్వహిస్తున్న ఖురాన్ కంఠస్థ పోటిల్లో ప్రతిభ కనబరచి ఫైనల్స్ లోకి చేరుకున్న వారికి పిభ్రవరి 18 వ తేదీలో విజయవాడ లో జరిగే పైనల్స్ లో గెలుపోందిన వారికి నగదు బహుమతితో పాటుగా సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు . ఈ ప్రతిభ పోటిల్లో న్యాయ నిర్ణితలుగా మవ్ ల్వి అబ్దుల్ రషీద్ రషధి, మహమ్మద్ అమిన్ ఉమ్రి కార్యక్రమంలో జమాతే ఇస్లాం హింద్ అద్యక్షులు ఇబ్రహీం, జిల్లా అధ్యక్షులు రహ్మతుల్లా , యూ.ఎఫ్ .ఐ.ఎస్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ మహమ్మద్ అక్బర్ బాషా, సభ్యులు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల మస్జిద్ కమిటీ సభ్యులు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

## గేయం హృదయాకర్షకం

## పాట మనసుని ఆకర్శిస్తుంది



రాజాంః శబ్ద సౌందర్యం,లయ కలిగిన గేయం ప్రజల హృదయాలను ఆకర్షిస్తుందని అభ్యుదయ రచయిత సీరపాణి (బుడితి బలరాం నాయుడు)అన్నారు. ఆదివారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన రాజాం రచయితల వేదిక సమావేశంలో ఆయన గేయకవిత్వం-ఆవశ్యకత అనే అంశంపై ముఖ్యప్రసంగం చేశారు.భాష నేర్చినపుడే మానవుడు పాటలు పాడడం అలవాటు చేసుకున్నాడని ప్రస్తుత గేయానికి ఆవే మాతృకలని ఆయన వివరించారు. సంస్కృత పదాలు తెలుగు భాషలో ప్రవేశించడానికి రాజమార్గం వేసినవాడు నన్నయభట్టు అని ఆయన తెలిపారు. భక్తి,రక్తి,ముక్తి మార్గంలో పదకవులు పదాలు రాయగా జానపదులు శ్రమను మరచిపోవడానికి జానపదగేయాలు పాడుకొన్నారని చెప్పారు.సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో గురజాడ ప్రజల భాషలో కవిత్వాన్ని రాశాడని సీరపాణి వివరించారు.

రౌతుగణపతిరావునాయుడు అధ్యక్షోపన్యాసం చేస్తూ రసాత్మకంగా కవిత్వీకరించిన దేదయినా ఉత్తమకవిత్వం అవుతుందన్నారు.అనంతరం గారరంగనాథం ఆధ్వర్యంలో వేదిక సభ్యులు సీరపాణిని ఘనంగా సన్మానించారు.

ఈ సమావేశంలో గురుగుబిల్లి జగన్నాథరావు,గార రంగనాథం,నేతేటి గణేశ్వరరావు,డోల వాసుదేవురావు,ఒమ్మి రమణమూర్తి,కుదుమ తిరుమలరావు,ఆల్తిమోహనరావు,వారాడ వంశీకృష్ణ , వల్లూరు దాలినాయుడు ప్రసంగించారు.మీగడ మల్లికార్జునస్వామి,అమానాన నాగేశ్వరరావు,గ్రంధి సాయిసూర్యారావు, కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు పెద్దపీట

## 4, 5, 6 వార్డులలో పలు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## మంత్రి గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నంః రాష్ట్ర అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉదయం జివిఎంసి పరిధిలోగల 4, 5, 6 వార్డులలో పలు పనులకు సంబంధించి శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు కానించారు. ముందుగా మంత్రి ఐదవ వార్డులోగల మిథిలాపురి కాలనీ పార్కు రూ. 41 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన గావించారు. వికలాంగులక కాలనీకి సంబంధించి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. మధురవాడ పరిధిలో 4వ వార్డులో గల జాతర వద్ద రూ. 94.46 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 4వ వార్డు రిక్షా కాలనీలో రూ. 28.40 లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసిందన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత విశాఖపట్నం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, అందులో భాగంగా మధురవాడ 4, 5, 6 వార్డులలో మరింత అభివృద్ధి జరుగుతున్నదన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఈ మూడు వార్డులలో కోట్ల రూపాయలు విలువ చేసే 577 పనులను చేయడం జరిగిందన్నారు. మరిన్ని పనుల అభివృద్ధి కొరకు రూ. 12 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. జనవరి 2 నుండి 11 వరకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని ఒక్కొక్క రోజు ఒక్కొక్క అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకోవడం జరుగుతుందని, ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారానికి కృషి చేయం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం మంత్రి 33,954 మందికి చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, జోన్-1 కమిషనర్ సత్యవేణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా మరింత అభివృద్ధి

శ్రీకాకుళంః కొత్త సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి చెందాలని పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఆదివారం ఎంపీ కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 2017వ సంవత్సరంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు, అధికారులు సహకరించడంతో ముందుకు అడుగులు వేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో జిల్లా ప్రజల చిరకాల వాంఛ 2017వ సంవత్సరంలో నెరవేరిందన్నారు. 2018వ సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

తాను పార్లమెంటు సభ్యునిగా బడ్జెట్, శీతాకాల, వర్షాకాల సమావేశాలలో పాల్గొనడం, 18సార్లు డిబేటులో పాల్గొనడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశాల్లో జిల్లాలో ఉద్దానం ప్రజలను పీడిస్తున్న కిడ్నీ వ్యాధి సమస్య పరిష్కారం కోసం తన వాణిని వినిపించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజల చిరకాల వాంఛ వంశధార ప్రాజెక్ట్ నిర్మాణంలో ముఖ్యంగా తమ ఇళ్లు, భూములు, ఆస్తులను త్యాగం చేసిన వంశధార నిర్వాసితుల త్యాగాలు మరువలేనివని, వారికి మనమందరం రుణపడి ఉంటామని అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, శాసనసభ్యుడు గౌతు శివాజీల కృషి మేరకు ఆఫ్ షోర్ నిర్మాణానికి ప్రభుత్వం 464 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. దీంతో సాగు రైతులకు ఎంతో లబ్ధిచేకూరనున్నదని తెలిపారు. రణస్థలం నుండి ఇచ్ఛాపురం వరకు 6 లైన్ల రహదారి నిర్మాణానికి చేపడతామన్నారు. పర్యాటకంగా జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. పొందూరులో చేనేత పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. పలాసలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు జరుగుతుందన్నారు. 2018వ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సమావేశాల్లో చౌదరి బాబ్జీ తదుతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి పనులు

చెన్నై : ప్రభుత్వ రాజీవ్ గాంధీ జనరల్ ఆసుపత్రిలో ప్రత్యేకించి గాయాలపాలైన వారి కోసం 'ట్రామా కేర్' విభాగాన్ని నూతన సంవత్సరం సందర్భంగా అందుబాటులోకి తేనున్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల 'ఆస్ట్రేలియన్ యూనివర్సిటీ', 'ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్', 'ఢిల్లీ ఫర్ ట్రామా యాక్సిడెంట్స్ ఎమర్జెన్సీ ఇనిషియేటివ్' (టీఏఈఐ) సంస్థలతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

కశింకోట: మండలంలోని కశింకోట గ్రామంలో గవరపేట పెదగుమ్మంవీధిలో శారదానది ఒడ్డున గల శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ భీశెట్టి దుర్గా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విశాఖ పట్నంకు చెందిన సుందరం ఎలాయిస్ లిమిటెడ్ ఎం.డి. ఎస్. వెంకటేశ్వరరావు, మాధవీలత దంపతులచే కల్యాణం నిర్వహించారు. అనంతరం 5 వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్బంగా ఉదయం 5 గంటలనుంచి ఉత్తరద్వార దర్శనం, క్షీరాభిషేకములు, అలంకరణలు, సహస్రనామార్చనలు, ప్రత్యేక పూజలు. 9గంటలనుంచి ఉత్సవ విగ్రహాలతో గ్రామ పురవీధుల గుండా సాంసృతిక కార్యక్రమాలతో మేళతాళాలతో ఊరేగింపు జరిగింది. అనంతరం అనకాపల్లి పట్టణ ప్రముఖ వైద్యదంపతులు కె.విష్ణుమూర్తి, కెవి సత్యవతి దంపతులచే శ్రీ వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ భక్తబృందం ఆధ్వర్యంలో అన్నమయ్య గాత్ర కచేరి కార్యక్రమం జరిగింది. రాత్రి శారదానదిపై శ్రీవారి తెప్పోత్సవం, ఉంజల్ సేవ, పవళింపుసేవ, పుష్పాంజలి కార్యక్రమమలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి సూర్య పద్మనాభ శర్మ పర్యవేక్షణలో జరిగాయి.



# ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారు

## వైకాపా నాయకుడు బొత్సా



విశాఖపట్నంః రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని, అధికార పీఠాన్నెక్కిన తరువాత చంద్రబాబు చేస్తున్న ధృతరాష్ట్ర పాలనకు ప్రస్తుతం జరుగుతున్న పాలన నిదర్శనమని వైకాపా సీనియర్ నాయుకుడు బొత్సా సత్యనారాయణ దుమ్మెత్తిపోశారు. జగదాంబ దతి పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో బొత్స ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలన దేశంలో నియంత పాలనను తలపిస్తోందని, కార్యకర్తలు, మంత్రులు చేస్తున్న అకృత్యాలకు, అక్రమాలకు తాను వెన్నుకాస్తుండడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని అన్నారు. రక్షణ వ్యవస్థను సైతం తన చేతుల్లోకి తీసుకుని వారు చేస్తున్న ఇష్టారాజ్య వ్యవహారాలకు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా పరిపాలించడమే కాకుండా 21 మంది ఎమ్మెల్యేలను అక్రమంగా కొన్నారని, వీలయితే వారిచే రాజీనామా చేయించి పార్టీలో మళ్లీ పోటీకి నిలపాలని సూచించారు. పోలవరం విషయంలో ఎన్నో హామీలు గుప్పించిన బాబు బిజెపితో అనర్ద రాద్దాంతం చేసుకుని దాని నిర్మాణం మధ్యలోనే ఆపివేసే విధంగా ఉందని, అంతేకాకుండా కాంట్రాక్టర్లకు లబ్ధి చేసూర్చే విధంగా దీనిని రూపొందిస్తున్నారని గుప్పించారు.

ప్రజలకు మేలు చేసే ఒక్క పని కూడా చేయలేదని, డ్వాక్రా మహిళలను సైతం ఆర్థికంగా ఆదుకుంటామని హామీలు గుప్పించడం వరకే గాని వారికి ఏ విధంగానైనా లబ్ది చేకూరలేదని అన్నారు.. ఈ సమావేశంలో గుడివాడ అమర్‌నాథ్, తైనాల విజయ్ కుమార్, కోలా గురువులు, పక్కి దివాకర్,, తిప్పల గురుమూర్తి రెడ్డి, కొంజా రాజీవ్ గాంధీ, ధర్మశ్రీ, కొయ్యా ప్రసాద రెడ్డి, సనపల చంద్రమౌళి, మహిళా నాయకురాలు పసుపులేటి ఉషా కిరణ్, గరికిన గౌరి, సత్తి రామకృష్ణా రెడ్డి, రవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పలకా రవి జన్మదిన వేడుకలు








అనకాపల్లిః యువనాయకులు, పలక ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ పలక రవి, జన్మదిన వేడుకలు, ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో విజయరామరాజు పేటలో గల, తన స్వగృహం వద్ద, అభిమానులు, సమక్షంలో రవి కేక్ కట్‌చేసి, జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు, బట్టలు, దుప్పట్లు, బియ్యం, పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అనకాపల్లి పట్టణ సిఐ సంపతరావు విద్యాసాగర్, గ్రామీణ ఎస్సై ఆదినారాయణరెడ్డి, సత్యనారాయణ స్వామి దేవస్థాన చైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు (బాబు), వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, పట్టణ అదికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, డాక్టర్ రామ్మూర్తి, గజమాలతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి, రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఆయన అభిమానులు, కుటుంబ సభ్యులు, పెద్దఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజయభాను సంపాదకీయం

## విశ్వనాథ్‌కు చెస్ కిరీటం

ఇవాళ అనేకమంది భారతీయ చదరంగ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో తలపడుతున్నారంటే అందుకు ఆనంద్ ఇచ్చిన స్ఫూర్తే కారణం. తాజాగా ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ కిరీటాన్ని విశ్వనాథ్ ఆనంద్ దక్కించుకోవడం క్రీడా ప్రియులకు ఒక చక్కని సందేశం వంటిది. ఆటలాడటం నవయువకులకే చెల్లుతుందని, ఆటలంటే వ్యాపారమనీ ఆలోచించే వారికి, క్రీడలంటే భావోద్వేగాలతో ముడిపడిన అంశమనీ, ఎవరైనా ఆడవచ్చునని, గెలువవచ్చునని ఆనంద్ తన విజయం ద్వారా నిరూపించారు. ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ కిరీటాన్ని గెలుచుకొని విశ్వనాథ్ ఆనంద్ మళ్ళా తన సత్తా చాటారు. ఇటీవలే సౌదీ ఆరేబియాలోని రియాద్‌లో ముగిసిన ర్యాపిడ్ చెస్ పోటీలో ప్రత్యర్థులను చిత్తు చేయడమే కాదు, ప్రపంచ చెస్ చాంపియన్‌గా గతంలో తనను ఓడించిన మాగ్నస్ కార్ల్‌సన్‌ను కూడా ఓడించి, ఉన్నత శిఖరంగా నిలిచాడు. 48 ఏండ్ల వయసులో ఉండి కూడా టీ20 క్రికెట్ వంటి ర్యాపిడ్ చెస్‌లో రారాజుగా నిలువడం అభినందనీయం. 2013లో చాంపియన్‌షిప్‌ను కోల్పోయిన అనంతరం క్రమంగా ఆనంద్ శకం ముగుస్తున్నదనే అభిప్రాయం ఏర్పడ్డది. 2017 సంవత్సరం ఆయన చదరంగం క్రీడకు వీడ్కోలు సంవత్సరంగా పరిగణించే పరిస్థితి కలిగింది. చెస్ గ్రాండ్ ప్రిక్స్‌లో చివరలో నిలువడం, జార్జియాలోని టిబిలిసిలో జరిగిన వరల్డ్ కప్‌లో రెండవ రౌండ్‌లో నిష్క్రమించడం, గ్రాండ్ చెస్ టూర్‌లోనూ ఉన్నతికి చేరలేకపోవడం, వరల్డ్‌కప్ ఫైనల్‌కు అర్హత సాధించకపోవడం, 2018 చదరంగ చాంపియన్‌షిప్ చక్రం నుంచి బయటపడటం మొదలైనవన్నీ ఆయన ఆట ముగిసిందనే అభిప్రాయం కలిగించాయి. కానీ ఈ మధ్యనే సింక్‌ఫీల్డ్ కప్‌ను కార్ల్‌సన్‌తో ఉమ్మడిగా గెలుచుకోవడం చెప్పుకోదగిన విషయమే. సెయింట్ లూయిస్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నమెంట్‌లోనూ కాస్పరోవ్‌తో తలపడ్డారు. అయినప్పటికీ ఆనంద్ అధిరోహించిన ఉన్నత శిఖరాలతో పోలిస్తే ఇవేవీ చెప్పుకోదగినవి కాదు. ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలకు కూడా తాను గెలుస్తాననే ధీమాతో రాలేదని ఆనంద్ స్వయంగా చెప్పాడు. కానీ ప్రారంభం నుంచి మెరుగైన ఆటతీరును ప్రదర్శిస్తూ, టైటిల్‌ను గెలుచుకున్నాడు. మైదానం నుంచి బయటకు నడిచే వయసులో దేశానికి మరోసారి అరుదైన గౌరవాన్ని తెచ్చిపెట్టాడు. ఆనంద్ దేశానికి, చదరంగ క్రీడకు చేసిన సేవలతో పోలిస్తే, ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌ను గెలువడం చాలా చిన్న విషయం. చదరంగ క్రీడలో చాంపియన్‌షిప్ రష్యా వారి సొంతమని భావిస్తున్న కాలంలో, దేశంలో క్రికెట్ తప్ప మరే ఆటవైపు తల తిప్పి చూడని పరిస్థితుల్లో, 1988లో ఆనంద్ దేశంలోనే మొట్టమొదటి గ్రాండ్ మాస్టర్‌గా నిలిచాడు. 2000 సంవత్సరంలో ఫిడే ప్రపంచ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న తొలి ఆసియన్‌గా చరిత్ర కెక్కాడు. అగ్రరాజ్య రాజకీయాల మూలంగా చీలిపోయిన క్రీడా ప్రపంచం మళ్ళా ఒక్కటైన తరువాత- 2007లో ప్రపంచ చాంపియన్‌గా నిలువ డం ఆనంద్ ఘనత. మరుసటి ఏడాది బలమైన క్రీడాకారుడు క్రామ్నిక్‌ను ఎదురొడ్డి తన టైటిల్‌ను కాపాడుకున్నాడు. 2010లో మళ్ళా 2012లో ప్రపంచ చాంపియన్‌షిప్‌ను కాపాడుకున్నాడు. చదరంగంలోని అన్ని ఫార్మాట్లలో ఆడి సత్తా చాటిన ఘనత కూడా ఆనంద్ సొంతం. సుదీర్ఘకాలం చదరంగ రారాజుగా వెలిగిపోయిన ఆనంద్‌కు 2013 లో కొత్తతరం ఆటగాడు కార్ల్‌సన్ చేతిలో పరాజ యం తప్పలేదు. ఆడే వయసు దాటి పోతున్నా చదరంగం మీద ఆయన ఆపేక్ష ఇగిరిపోలేదు. కొందరు ఆటగాళ్ళు ఆనంద్ రిటైర్ కాకుండా ఇంకా ఎందుకు ఆడుతున్నారంటూ విమర్శలు కురిపించారు. అందుకే ఆనంద్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ గెలుచుకున్న వెంటనే, ప్రపంచ క్రీడా దిగ్గజం కాస్పరోవ్ అభినందనలు తెలియజేస్తూ- ఆనంద్ ఇంకా రిటైర్ కావడం లేదెందుకు అని విమర్శించిన వారికి ఈ విజయాన్ని అంకితమిస్తాడేమో అని చమత్కరించాడు. ఆనంద్ మూలంగా దేశంలోని బాలబాలికలు చదరంగం పట్ల అనురక్తిని పెంచుకున్నారు. ఇవాళ అనేకమంది భారతీయ చదరంగ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో తలపడుతున్నారంటే అందుకు ఆనంద్ ఇచ్చిన స్ఫూర్తే కారణం. తాజాగా ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ కిరీటాన్ని విశ్వనాథ్ ఆనంద్ దక్కించుకోవడం క్రీడా ప్రియులకు ఒక చక్కని సందేశం వంటిది. ఆటలాడటం నవయువకులకే చెల్లుతుందని, ఆటలంటే వ్యాపారమనీ ఆలోచించే వారికి, క్రీడలంటే భావోద్వేగాలతో ముడిపడిన అంశమనీ, ఎవరైనా ఆడవచ్చునని, గెలువవచ్చునని ఆనంద్ తన విజయం ద్వారా నిరూపించారు. ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఆనంద్ వయసు మీద పడే కొద్దీ క్రీడా పటిమను కోల్పోయిన మాట వాస్తవం.

# ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం: చంద్రబాబు



అమరావతి: సాగు సాఫీగా సాగాలన్నా.. తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు సాధించాలన్నా .. ప్రకృతి వ్యవసాయమే పరిష్కారమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నో ప్రత్యేకతలు, ప్రత్యామ్నాయ మార్గాలు ఇమిడి ఉన్న ప్రకృతి వ్యవసాయాన్ని పవిత్ర కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. గుంటూరులో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి 2018 సంవత్సరాన్ని ... ప్రకృతి వ్యవసాయ నామసంవత్సరంగా ప్రకటించారు. భవిష్యత్ తరాలకు.. సేంద్రీయ వ్యవసాయం పితామహుడు సుభాష్ పాలేకర్ మార్గనిర్దేశం చేశారని చంద్రబాబు కొనియాడారు. ప్రకృతి సేద్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని, చరిత్ర సృష్టించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

కార్యక్రమంలో ఏపీ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, భారత్‌లో మారిషస్ రాయబారి జగదీష్ గోవర్ధన్, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు విజయ్‌కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

### తొలి సభ్యత్వాన్ని స్వీకరించిన పవన్‌కల్యాణ్



హైదరాబాద్: జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని పరి పాలన కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో తొలి సభ్యత్వాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం పార్టీలోని ముఖ్యులకు సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. త్వరలోనే రెండు రాష్ట్రాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

పదేళ్లకు పైగా తనను అనుసరిస్తున్న వారితో మూడు రోజులుగా విడతల వారీగా పవన్‌కల్యాణ్ ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను వారికి వివరించారు. రానున్న రోజుల్లో జనసేన నిర్వహించనున్న శిక్షణ శిబిరాల గురించి వారితో చర్చించారు. జనసేన పార్టీకి స్పీకర్స్, కంటెంట్ రైటర్స్, అనలిస్టులు, సమన్వయకర్తలుగా పనిచేయడానికి ముందుకు వచ్చిన వారిలో తొలుత మహిళలు, సీనియర్ సిటిజన్స్‌కు ఒక వర్క్‌షాప్ నిర్వహించాలని నిర్ణయించారు. కొత్త సంవత్సరంలో తొలి రోజులలో ఈ వర్క్‌షాప్‌ను హైదరాబాద్‌లో నిర్వహిం చనున్నారు. పూర్తి వివరాలను త్వరలోనే పార్టీ ప్రతినిధులు ప్రకటిస్తారని పవన్‌కల్యాణ్ తెలిపారు.

# ఆంధ్రులు దేశానికి మార్గదర్శకం కావాలి

### కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు

దిల్లీ: ఆంధ్రులు భారతదేశానికి మార్గదర్శకం కావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్‌గజపతిరాజు అన్నారు. శనివారం ఆయన దిల్లీలోని కేంద్ర సమాచార హక్కు కమిషనర్ మాడభూషి శ్రీధర్‌తో కలిసి ఆంధ్రా అసోసియేషన్ 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విలువలు, సంస్కృతిని కాపాడుకోవాలని సూచించారు. తెలుగు వారి కోసం ఆంధ్రా అసోసియేషన్ పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. దిల్లీలో ఆంధ్రా అసోసియేషన్ ఉండటం గొప్ప విషయమని మాడభూషి శ్రీధర్ అన్నారు. దిల్లీలో తెలుగువారంతా కలిసి ఉండటం ఆనందదాయకమన్నారు. తెలుగు భాషను పరిరక్షించుకుంటేనే తెలుగు సంస్కృతి



వర్ధిల్లుతుందని తెలిపారు.

# సమయం (కవి సమయం)

## కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : పుష్యం; తిథి : చతుర్దశి ప. 11.23 ;
మృగశిర మ 3.13; వ.రా 11.03 ల 12.32

**సోమవారం**
**01-01-2018**

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులలు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమ స్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంప తులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహ కరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విష యంలో అప్ర మత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొం టారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రము ఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

# శ్రీకృష్ణ పరమార్థ తత్త్వం

## సంకీర్తన

కురుక్షేత్ర మహాసంగ్రామంలో శ్రీకృష్ణుడు పాండవ పక్షపాతిగా నిలుస్తారు. విజయునికి గీతను బోధించి యుద్ధానికి సంసిద్ధం చేస్తాడు. వారికి విజయం చేకూరుస్తారు. తన వద్దకు అర్థియై వచ్చిన కుచేలుని అనుగ్రహిస్తాడు.

ద్వారకలో ఉన్న శ్రీకృష్ణుడిని చూసేందుకు బ్రహ్మాది దేవతలు వస్తారు. ఓ దేవదేవా మీరు భూలోకంలోకి వచ్చి 125 సంవత్సరాలు అయ్యింది. ఈ అవతారం చాలించి, ద్వాపర యుగాంతంలో వైకుంఠానికి విచ్చేయాల్సిందిగా కోరుతారు. హరి సరేనని వారిని సాగనంపుతారు.

ఆపైన కాలం సమీపించిందని గ్రహించిన శ్రీకృష్ణుడు యాదవులను ద్వారక నుంచి ప్రభాస తీర్థానికి పంపుతాడు. సరిగ్గా ఏడవ రోజున సముద్రుడు ద్వారకను ముంచివేస్తాడు. యదుక్షయం జరుగుతుంది. కలియుగం ఆరంభం అవుతుంది. అని శ్రీకృష్ణుడు ఉద్ధవునితో అంటాడు. ఈ క్రమంలో యాదవులు మధురాపాన మత్తులై ఒకరినొకరు సముద్రపు ఒడ్డున పెరిగి ఉన్న తుంగలో కొట్టుకుని మరణిస్తారు. అటు పిమ్మట బలరామకృష్ణులు వేర్వేరు తోవలలో మహాప్రస్థానాన్ని ప్రారంభిస్తారు.

శ్రీకృష్ణుడు కొంత దూరం వెళ్లి ఒక నికుంజ పొద చాటున విశ్రమిస్తాడు. ఒక వేటగాడు పొదచాటున ఉన్న ఆ దేవదేవుని చరణ కమలాలను లేడి చెవులుగా భ్రమించి బాణం వేస్తాడు. ఆపైన తను చేసిన తప్పు తెలుసుకుని బోయవాడు నిలువెల్లా వణికిపోతూ శ్రీకృష్ణుని వద్దకు వస్తాడు. అయితే శ్రీకృష్ణుడు అతడిని సముదాయించి, ప్రాణములు వదిలి వైకుంఠ పద ప్రాప్తుడయ్యాడు. శ్రీకృష్ణ పరమాత్మ 125 సంవత్సరాల 7 మాసాలు జీవించాడు. క్రీస్తు పూర్వము 3102 నిర్యాణ సంవత్సరము కాగా ఆ రోజే కలియుగము ప్రారంభం కావడం గమనార్హం.

### *కలియుగ విశ్వరూపం ఏంటి? పరిపాలన ఎలా ఉంటుంది.?*

కలియుగ విశ్వరూపం ఏంటి? ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే.. ఈ కథనం చదవండి. కలియుగంలో రాజులు ధర్మ, సత్య, దయా హీనులై, క్రోధ మత్సరాలలో స్త్రీలను, బాలలను హింసిస్తూ, చంపుతూ ఉంటారు.

పరధన, పరస్త్రీ లోలులై రజస్తమోగుణ రహితులై తమలో తాము కలహించుకునే పరిపాలకులనే ప్రజలు కూడా వారిని అనుసరిస్తారు.

ఫలితంగా రోజురోజుకూ ధర్మం నశింపసాగింది. ధనవంతుడే రాజవుతాడు. బలవంతుడే గుణవంతుడుగా మెప్పు నందుకుంటాడు. ధనము, బలము కలిగినవాడే రాజగును. ప్రజలు అల్పాయుష్కులవుతారు. రాజులు చోరులై ప్రజలను దోపిడీ చేస్తారు.

వర్షాలు పడవు. పంటలు పండవు. భూములను ఆక్రమించి, గర్వాంధులైన నరపతులను చూసి భూమి ఫక్కున నవ్వును. ఈ భూమికి తామే నాథులమని విర్రవీగే వారిని మోహమున పితృపుత్ర సోదరులకు భ్రాంతి కలుగజేసి, అన్యోన్య వైరములచేత కలహింపబడుతారు.

కలహములు కలిగించి ఒకరిచేతిలో మరొకరు మరణించేలా చేస్తుంది.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# 18 ఏళ్ళ కల నెరవేరుతున్న వేళ !

రాజాం : ప్రధాన రహదారి విస్తరణ కార్యక్రమం గత 18 ఏళ్ళ నుండి ప్రధాన సమస్యగా మారింది. ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు మారుతున్నప్పటికీ ఈ సమస్య మాత్రం తీరలేదు. విజయనగరం - శ్రీకాకుళం జిల్లాలలోని సుమారుగా 9 మండలాల ప్రజలకు ప్రధాన కూడలిగా ఉన్న రాజాం పట్టణంలో రోడ్లు మాత్రం ఇరుకుగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్ స్తంభించిపోవడం, ప్రమాదాలు జరుగుతుండడంతో రహదారులను విస్తరించాలనే డిమాండ్ బాగా పెరిగింది. గత జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజాంలో పర్యటించినపుడు రహదారులను విస్తరించాల్సిన అవసరాన్ని గుర్తించారు. నెలలు గడిచినా రోడ్లు విస్తరణ కార్యరూపం దాల్చలేదు. పట్టణంలో సుమారుగా 6 కిలో మీటర్ల రహదారి విస్తరణకు సుమారు 60 కోట్ల రూపాయల వరకు నిధులు కావల్సిఉంది. అయితే ప్రస్తుతం అంబేద్కర్ జంక్షన్ నుండి బొబ్బిలి జంక్షన్ వరకు జిరాయితీ భవనాలు తొలగింపునకు సంబంధించి పరిహారం నిధులు 3.89 కోట్లు మంజూరు కాగా 160 మంది లబ్ధిదారులకు యుద్ధప్రాతిపదికనమీద పంపిణీచేసి రికార్డు సృష్టించారు. ఇన్‌ఛార్జి కమీషనర్ (ఎఫ్.ఎ.సి.) బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్ పర్యవేక్షణలో పరిహారం చెల్లించిన వారి భవనాలు, బడ్డీలు, ఇతర వ్యాపార కట్టడాలు ఎటువంటి ఆరోపణలు లేకుండా తొలగించడంలో విజయం సాధించారు. ఒకటి, రెండు రోజుల్లో 80 అడుగుల మేర రహదారికి సంబంధించి స్థలాన్ని ఆర్ అండ్ బి అధికారులకు అప్పగిస్తారు. పగలు - రాత్రి కష్టపడి భవనాలు తొలగింపులో పాల్గొన్న సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు. త్వరలో మరిన్ని నిధులు మంజూరు అవుతాయని దీనితో రాజాం స్వరూపమే మారుతుందని కమీషనర్ అంటున్నారు.

# వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి: ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘ భవనానికి స్థలాన్ని ఏర్పాటుచేస్తానని ఎమ్మెల్యే పీలా గోవింద్ అన్నారు. మండలంలోని సత్య నారాయణపురం మామిడితోటలో ఆదివారం అనకాపల్లి ఏరియా ప్రైవేటు ఎలక్ట్రికల్‌వర్కర్స్ సంక్షేమ సంఘ వనభోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. అతిధులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు కె.విష్ణుమూర్తి, కె.వి సత్యవతిలు మాట్లాడుతూ వర్కర్స్ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని, దురల వాట్లకు లోనవకుండా కుటుంబ అభివృద్ధికి శ్రమించాలని కోరారు. పట్టణ సిఐ ఎస్ .విధ్యాసాగర్, సాయిరాం ట్రేడర్స్( ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ ) అధినేత బి చౌదరిలు అతిధులుగా పాల్గొని వర్కర్స్ అందరూ ఐక్యమత్యంగా వుంటూ సమస్యల పరిష్కారం చేసుకోవాలని అన్నారు. సంఘ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, కార్యదర్శి తుమ్మి సూరిఅప్పారావు, కోశాధికారి సూరంపూడి రఘురామయ్య, ఉపాధ్యక్షులు యాంద్ర జనార్ధన్(జన) తదితరుల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంఘసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం ఏర్పాటుచేయగా పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

## 177వ రోజుకు చేరుకున్న ఉక్కు దీక్షలు

కడప : కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని కోటిరెడ్డి కూడలిలో రాకపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు 177వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఉలేమా-అలేమా మత గురువు మహమద్ ఆలీ ప్రారంభించారు. కడప జిల్లా ప్రజల ఆకాంక్ష అయిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. జిల్లా ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తారని, మళ్లీ అందలమెక్కిస్తారని అన్నారు. ప్రైవేటు రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలోనే ఉక్కు పరిశ్రమను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి యువత చెడుమార్గం పట్టకుండా ఉండాలన్నా, రాయలసీమ ప్రాంతం కరవుతో బయటపడాలన్నా.. ఉక్కు పరిశ్రమ ఎంతో అవసరమని అన్నారు. ఉక్కు సాధించే వరకు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలల్లో అంకాలమ్మ, రుక్మినమ్మ, సుబ్బయ్య, గులాబ్‌జాన్, గంగయ్య, రమణ, వీరయ్య, సుబ్బారావు, చరిత, సుబ్బరాయుడులు కూర్చున్నారు.

# రబీలో సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు: ఎస్ఈ


కొంగోడు : రబీలో సాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నీటిపారుదల శాఖ ఎస్ఈ ఎన్.కృష్ణారావు తెలిపారు. కరప మండలంలోని కొంగోడు గ్రామంలో ఆయన పర్యటించి కాలువలు పరిశీలించారు. మార్చి 31వ తేదీకి కాలువలు మూసివేస్తామని, రైతులందరూ సకాలంలో పంటల సాగు పూర్తి చేయాలని సూచించారు.

జిల్లా పరిధిలో రబీకి నీటిఎద్దడి లేకుండా డ్రెయిన్లలో 365చోట్ల క్రాస్‌బండలు వేసి పూర్తిస్థాయిలో సాగునీరందించేలా ప్రణాళికలు రూపొందించామని, అవసరమైన చోట్ల ఆయిల్ ఇంజిన్లతో తోడుకోవడానికి రైతులకు డీజిల్ సరఫరా చేస్తామని ఎస్ఈ తెలిపారు. జిల్లాలో నాలుగుచోట్ల, పశ్చిమగోదావరి జిల్లాలో ఒక చోట కలిసి మొత్తం అయిదు ఎత్తిపోతల పథకాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామని, బలిమెల, జోలాపూర్ లలో 68టీఎంసీల నీటి లభ్యత ఉండగా అందులో మనవాటా 34 టీఎంసీలు, ఈ రబీ సీజన్‌లో 6 నుంచి 7 టీఎంసీల నీరు తక్కువ వస్తుందని అంచనా వేసి కొరతను అధిగమించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి బలిమెల నుంచి అదనంగా 7టీఎంసీల నీటిని విడుదల చేసేలా కృషిచేస్తామన్నారు.

## రైలు ఇంజన్‌లో మంటలు అప్రమత్తతతో తొలగిన పెనుప్రమాదం

చంద్రగిరి : తిరుపతి నుంచి చంద్రగిరి మీదుగా హిమసాగర్‌కు వెళ్తున్న రైలు ఇంజన్‌లో ఉన్నఫలంగా మంటలు చెలరేగాయి. దీన్ని గుర్తించిన రైలు ఆపరేటర్లు(డ్రైవర్లు) చంద్రగిరి రైల్వేస్టేషన్‌లో రైలును నిలుపుదలచేసి తిరుపతి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి తమ సిబ్బందితో హుటా..హుటిన చంద్రగిరి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. రైలు ఇంజన్‌లో చెలరేగుతున్న మంటలను అదుపు చేశారు. రైల్వే అధికారులు తెలిపిన వివరాల మేరకు.. శనివారం ఉదయం 11 గంటలకు తిరుపతి నుంచి హిమసాగర్ రైలు బయలుదేరింది. శ్రీనివాస మంగాపురం సమీపిస్తున్న సమయంలో ఇంజను కిందభాగంలో చిన్నపాటి మంటలు చెలరేగాయి. ఇంజను ఆపరేటర్లు గుర్తించి వాహనవేగాన్ని తగ్గిస్తూ సమాచారాన్ని అగ్నిమాపకకేంద్రం, రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. చంద్రగిరి రైల్వేస్టేషన్‌కు ఉదయం 11.20 గంటల సమయంలో చేరుకున్న రైలును ఆపి ఉంచారు. ఇంజనుభాగంలో చెలరేగిన మంటలు ఎక్కువ కాకుండా ఆపరేటర్లు నిలువరించే ప్రయత్నం చేశారు. ఈలోగా తిరుపతి నుంచి చంద్రగిరి రైల్వేస్టేషన్‌కు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేశారు. సాంకేతిక లోపాల కారణంగా ఇంజనుభాగంలో మంటలు వ్యాపిం చాయని తేల్చారు. వాటిని సరిచేసి 11.30 గంటల సమయంలో పాకాల మీదుగా హిమ సాగర్‌కు రైలు బయలుదేరింది.

# అభివృద్ధి పనుల పరిశీలన



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధిపనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరిశీలించారు. ఆదివారం ఉదయం రూ. 3.50 కోట్ల వ్యయంతో మెట్టకూరు రోడ్డు మార్గంలో రోడ్డు వెడల్పు పనులను కాంక్రీట్ వాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.

అలాగే భీమ్‌నగర్ ఏటిగట్టు రోడ్డుమార్గంలో జరుగుతు న్న రోడ్డు విస్తరణ పనులను, సావిత్రి నగర్ నుండి కనకాలపేట వరకు రూ. 15 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఐలాండ్ 5 లో రూ. 9 కోట్ల వ్యయంతో, ఐలాండ్ 3లో రూ. 6 కోట్ల వ్యయంతో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించారు. వచ్చేయేడాది జనవరి 6 నుండి 8 వరకు నిర్వహించనున్న యానాం ప్రజా ఉత్సవాల ఏర్పాట్లును, ఫలపుష్పప్రదర్శన ఏర్పాట్లులో భాగంగా యానాం నర్సరీలో ఉన్న వివిధ పుష్ప జాతులను ఆయన పరిశీలించారు. ఈయన వెంట పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యే శ్వర రావు, ప్రజాపనుల శాఖ ఇఇ రామదాసు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీ సరోజిని వ్యవ సాయ శాఖ డిడి శివశంకర్ మురగన్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంచారజాతుల మహిళలకు పురుషులకు రాధమ్మ దుస్తులను పంపిణీ



అమలాపురం : నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక సూర్యనగర్‌లో పశ్చిమగోదావరి జిల్లా కృష్ణపాలెం నుండి వచ్చిఉంటున్న సంచారజాతుల మహిళలకు పురుషులకు ఆదివారం ఉదయం జిల్లా తెలుగు మహిళా కార్యనిర్వహక కార్యదర్శి, సామాజిక వేత్త రాధమ్మ దుస్తులను పంపిణీ చేసారు. ఈసందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ జీవనోపాధికి సంచారం చేస్తూ జీవిస్తు దరిద్రాన్ని అనుభవిస్తున్నారని మీలా మీ పిల్లలు కాకూడదని అన్నారు. పిల్లలను పాఠశాలలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించా లని విజ్ఞప్తి చేసారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్‌లను, ప్రభుత్వ పధకాలను ఉప యోగించుకుని అభివృద్ధిలోనికి రావాలని అన్నారు.సంచార మహిళ జక్కుల మల్లమ్మ మాట్లాడుతూ తమ ప్రాంతంలో పనులు లేకపోవడం వలన వలసవెళ్ళవలసి వస్తోందని గ్రామాలన్ని తిరుగుతూ మల్లికాసుల కథలు చెప్పుకుంటూ వచ్చిన డబ్బుతో పొట్టనింపుకుంటున్నామని అన్నారు. ఈ దుస్థితి తమ పిల్లలకు రాకూడదని ఆవేదన చెందారు. దుస్తులందించిన రాధమ్మకు సంచారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధమ్మ అభిమానులు పట్నాల వెంకటరమణ, పాలెపు శ్రీనుబాబు,సతీష్ రాజు, కొల్లి శ్రీనివాస్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయం చేస్తే ఊరుకోం

విజయవాడ : మాదిగలకు అన్యాయం చేస్తే ఊరుకోమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఈశ్వరయ్య హెచ్చరించారు. అనేక సమస్యలపై ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు కొందరికే అనుమతివ్వడంతో డీఆర్వో రఘునాథ్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, వైద్యం, భూపంపిణీ, రుణాల మంజూరు, పింఛన్ల పంపిణీలో మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఒప్పంద పద్ధతిలో కాకుండా ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండు చేశారు.

## ఆధునిక హంగులతో పేదలకు పక్కాగృహాలు : మంత్రి నారాయణ

పెద్దాపురం : ఆధునిక హంగులతో పేదలకు పక్కాగృహాలు నిర్మించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని, దీనికను గుణంగానే ఎంత వ్యయమైనా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపడుతున్నామని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. పెద్దాపురం మున్సిపల్ పరిధిలోని వాలుతిమ్మాపురం రహదారిలో నిర్మిస్తున్న జీప్లస్-3 ప్రధానమంత్రి ఆవాజ్ యోజన గృహసముదాయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 పురపాలక సంఘాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. పురపాలక సంఘాల కమిషనర్లను కూడా ఇతర రాష్ట్రాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రారంభించిన భవనాలను చూసి రమ్మని పంపించామన్నారు.

2005 కాంగ్రెస్ హయాంలో ప్రారంభించి మధ్యలో వదిలేసిన గృహాసముదాయాలకు నిధులు వెచ్చించి ఇప్పుడు పూర్తి చేస్తున్నామన్నారు.

పెద్దాపురం పట్టణ చరిత్రలో 4వేల 169 ఇళ్లు నిర్మించడం ఇదే ప్రథమమన్నారు. ఏప్రిల్ నాటికి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు.

# విశాఖ ప్రజానీకానికి ఐద్వా నూతన సంవత్సర హార్థిక శుభాకాంక్షలు

విశాఖపట్నం : 2018 నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ ప్రజానీకానికి ఐద్వా నగర కమిటీ హార్థిక శుభాకాంక్షలు తెలియచేస్తోంది. రాబోయే కాలంలో ప్రజా సంక్షేమం కోసం, అవనిలో సగమై అన్ని రంగాలలో తమ సత్తా చాటుకుంటూ, ఉత్పత్తి లో కీలక పాత్ర పోషిస్తున్న మహిళల అభివృద్ధి కోసం అందరం మరింత ఐక్యమై కృషి చేయాలని ఐద్వా పిలుపునిస్తోంది. పాలకుల దృష్టిలో కొత్త సంవత్సరం అంటే ఉత్సవాలు, పండుగలు, క్యాలండర్‌లో తేదీ మార్పు తప్ప ప్రజల సంక్షేమం, నిజమైన ప్రజాస్వామ్య హక్కుల రక్షణ కానేకాదని మనకు అంతకంతకు తెలుస్తోంది. వారు చెప్తున్న అభివృద్ధి, ఎన్నికలలో హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఒక్కొక్కటిగా హరించబడుతున్నాయి. ప్రజలందరికీ కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం అందించాల్సిన ప్రభుత్వాలు నూతన ఆర్థిక విధానాలలో భాగంగా అన్నిటినీ ప్రైవేటుపరం చేయటం వలన పేద, సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, మద్యం, చాలీచాలనీ వేతనాలు, ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, సబ్సిడీల కుదింపు వీటన్నిటివలన మగవారితో పాటు మహిళలు కూడా సమిధలవుతున్నారు. బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలు, మహిళా చట్టాలలో ప్రమాదకరమైన సవరణలు తీసుకువచ్చి నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. మహిళలపై ఆంక్షలు పెరుగుతున్నాయి. రానురాను మన విశాఖ నగరంలో మహిళలకు రక్షణ కరువవుతోంది. వరకట్నం, అత్యాచారాలు, మద్యం మత్తులో మహిళలపై దారుణాలు, ఈవ్‌టీజింగ్, గృహహింస, గతంకన్నా పెరిగాయని ఇటీవల నగరంలో పోలీసు శాఖ విడుదల చేసిన రిపోర్టులు చెప్తున్నాయి. జెర్రిపోతులపాలెం లో దళిత మహిళపై జరిగిన సంఘటన సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయం. ఇదే ప్రభుత్వం సాధించిన మహిళా సాధికారత. అయితే ప్రభుత్వ నిరంకుశ విధానాలు, నిర్భందాలపై అంతే ఎత్తున ఉద్యమాలు కూడా గత సంవత్సరం లో జరగడం అభినందనీయం. ప్రత్యేక హెూదా, రైల్వే, ప్రభుత్వరంగ పరిరక్షణకై, మతోన్మాదానికి వ్యతిరేకంగా నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర వ్యాపితంగా మద్యం పై మహిళలు చేసిన యుద్ధంలో భాగంగా మన నగరంలో కూడా 25 ప్రాంతాలకు పైగా ఉవ్వెత్తున ఉద్యమాలు మూడునెలల పాటు జరిగాయి, మూడు చోట్ల మినహా మిగిలిన ప్రాంతాలలో మద్యం షాపులు తొలగించుకోగలిగాము. పోరాటాలు ఇంకా కొనసాగుతున్నాయి. స్థానిక మహిళలు, యువకులు, మేధావులు ఈ పోరాటాలలో భాగస్వాములైనారు. ఈ ఉద్యమంలో ఐద్వా ప్రధాన పాత్ర పోషించింది. ప్రజలంతా ఏకమైతే సాధించలేనిది ఏదీ లేదని మరోసారి నిరూపితమైంది. అదేవిధంగా కార్మికులు, మేధావులు, మహిళలు, యువత, విధ్యార్థులు, దళితులు తమ సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్నారు, ఐక్యంగా ఉద్యమిస్తున్నారు. అయితే చర్మం మొద్దుబారిన మన ప్రభుత్వాల మెడలు వంచి ప్రజాసంక్షేమం కోసం, మహిళా రక్షణ కోసం, భావితరాల అభివృద్ధి కోసం పనిచేయాలంటే రాబోయే కాలంలో మనమంతా మరింత చైతన్యవంతులమై ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సి ఉంది కనుక నూతన సంవత్సరంలో ఆదిశగా మనమంతా కృషిచేద్దామని ఐద్వా పిలుపునిస్తోంది.

## సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం వీజెఎఫ్ సేవలు ఆదర్శనీయం

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు






విశాఖపట్నం : సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ప్రశంసనీయమి ఎపీఈపీడీసీఎల్ సిఎండి హెచ్‌వై దొర కొనియాడారు. ఆదివారం వీజెఎఫ్ వినోద వేదికలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సంద్భంగా దొర మాట్లాడుతూ వీజెఎఫ్ ఇతర ప్రాంతాల జర్నలిస్టులకు ఆదర్శనీయమన్నారు. ప్రత్యేక అతిధిగా హాజరైన జాయింట్ పోలీస్ కమిషనర్ - 2 రవికుమార్ మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టులు, పోలీసులు నిరంతరం సమాజాభివృద్ధి కోసం కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గౌరవ అథిధులుగా హాజరైన సెంచూరియన్ యూనివర్సిటీ వీసి ఆచార్య జివిఎస్ రాజు, వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్‌లు మాట్లాడుతూ వీజెఎఫ్ జర్నలిస్టుల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నగరంలో ప్రముఖులందరిని భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విద్య, వైద్యం, క్రీడలతోపాటు పండుగులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి వీజెఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్ పాల్గొన్నారు.

ఈసందర్భంగా ప్రముఖులు వీజెఎఫ్ రూపొందించిన నూతన క్యాలెండర్, డైరీలను అవిష్కరించారు. వైకాపా నాయకులు సత్తి రామకృష్ణారెడ్డి, సాక్షి బ్యూరో ఇన్‌ఛార్జి గరికిపాటి ఉమాకాంత్, టి. నానాజీ, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో డిప్రెషన్




ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది.

ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# ముఖవర్చస్సుకు క్యారెట్



మహిళలకు అందమైన మోముంటే అందరూ చాలా బాగుందంటారు. దీనికి రకరకాల ప్రయోగాలు చేస్తుంటారు. కాని ఇంట్లో దొరికే వస్తువులతో ప్రయోగాలు చేసుకోవచ్చంటున్నారు సౌందర్య నిపుణులు.

దీనికి చేయవలసిందల్లా ఒక్కటే... బంగారం లాం టి మేనిమి ఛాయ బంగారంలా మెరవాలన్నా, కంటి ఆరోగ్యం కోసం విటమిన్ ఏ పుష్కలంగా ఉండే క్యారెట్టును వాడాలంటున్నారు. బ్యుటీషియన్స్. ముందుగా ఒక క్యారెట్‌ను తురుముకోవాలి.


అందులో ఒక చెంచా పాలను అందులో కలుపుకొని కాసింత నీటిలో ఉడకబెట్టాలి. చల్లారిన తర్వాత పాలనుకలుపుకుని ముఖానికి, శరీరానికి పట్టిం చండి.

అరగంట అయిన తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరచండి. దీంతో మీ చర్మం కాంతి వంతంగా మారడమే కాకుండా మృదువుగా తయార వుతుంది. ఏదైన వాడే ముందు వాటికి తగిన జాగ్రత్తలు పాటించడం చాలా మంచిది. ఎందుకంటే ప్రస్తుత రోజుల్లో స్కిన్ సమస్యలు దృష్టిలో ఉంచుకుని వాటిని వాడటం మరి మంచిది. అందం గురించి జాగ్రత్తలు తీసుకునే మందు ఆరోగ్యం గురించి జాగ్రత్తలు పాటించడం ఇంకా మంచిది.




# కడుపులో రాళ్లు పడితే..!

- పిత్తాశయంలో కదలికలు మందగిస్తాయి
- కడుపులో రాళ్లను తొలగించడమే పరిష్కారం
- రాళ్లు ఎక్కువగా ఉంటే జీర్ణం కాదు
- పిత్తాశయ గోడల్లో వాపు వస్తుంది




ఇటీవల కాలంలో కడుపులో రాళ్లు పడటం అన్నది కామన్‌గా మారింది. ఈ మధ్య చిన్న పిల్లల్లో కూడా ఈ సమస్యను గుర్తించటం జరుగుతోంది. తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతున్న వారిలో ఈ సమస్య కనిపిస్తోంది. జీర్ణ వ్యవస్థలోని పిత్తాశయం (గాల్ బ్లాడర్), క్లోమం (పాన్ క్రియాజ్) వంటి భాగాల్లో ఈ రాళ్లు ఏర్పడుతుంటాయి. ఈ రాళ్లతో వచ్చిన అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. ఈ రాళ్లను బట్టి చికిత్స ఆధారపడి ఉంటుంది. రాళ్లను తొలగించటం అన్నది అంతిమ పరిష్కారం అని గుర్తుంచుకోవాలి.

పైత్యరసంలోని కొలిసిస్టిన్ ఎక్కువగా ఏర్పడి నప్పుడు ఇబ్బంది ఏర్పడుతుం ది. దీంతో పాటు పిత్తాశయంలో వాపు ఏర్పడే అవకాశం ఉంటుం ది. దీన్ని కొలిసిస్టిటిస్ అని వ్యవహరిస్తారు. నొప్పి తీవ్రత ద్వారా దీన్ని గుర్తించవచ్చు. కుడి వె%పు పై భాగంలో ఇది మొదలవుతుంది. తర్వాత కుడిపైపు స్కా ప్యులా ఎముక ఉండే చోటికి వ్యాపించవచు. చాలాసార్లు వేపుళ్లు, నూనె దినుసులు, జంక్ ఫుడ్ తిన్న తర్వాత తలెత్తుతుంటుంది. కొద్ది పా టి జ్వరం, డయేరియా, వాంతులు, నాసియా వంటి లక్షణాల్ని కూడా గమనించవచ్చు. కొన్ని సార్లు పిత్తాశయం గోడల్లో వాపు గమనించవచ్చు. తీవ్రమె%న కేసుల్లో నెక్రోసిస్, గోడల్లో ధ్వంసం జరగటాన్ని చూడవచ్చు. గోడలు వాపు ఏర్పడిన పరిస్థితిని సాధారణ కొలిసిస్టిటిస్‌గా వ్యవహరిస్తారు. తర్వాత కాలంలో పిత్తాశయం లో కదలికలు బాగా మందగిస్తాయి. వ్యాధి ముదిరిన దశను తీవ్రతర కొలిసిస్టిటిస్‌గా చెబుతారు.

ఇక క్లోమం విషయానికి వస్తే .. క్లోమంలో స్రవించే ఎంజైమ్‌లు పేగుల్లోకి వచ్చి అక్కడ ఆహారాన్ని జీర్ణం చేయాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ఈ ఎంజె%మ్‌లు క్లోమంలోనే ఉండి పోయి అక్కడ పనిచేయటం మొదలు పెడతాయి. ముఖ్యంగా ట్రిప్సిన్ ఇటువంటి పనులకు పాల్పడుతుంది. దీంతో క్లోమం లోపలి గోడలు పాడె% పోతాయి. క్రమంగా మొత్తం క్లోమం దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. దీన్నే పాన్‌క్రియాటిస్‌గా వ్యవహరిస్తారు. ఇక, రాళ్ల సమస్య పెద్దదిగా అయినప్పుడు ఇతర జీర్ణ భాగాలకు ఇబ్బది తలెత్తవచ్చు. కొన్ని సార్లు క్లోమంలో కాల్సియం డిపాజిట్లు ఎక్కువగా పేరుకొని పోతే రాళ్లుగా మారతాయి. ఇవి జీర్ణ రసాల్ని అంటే ఎంజైమ్‌ల స్రావాన్ని అడ్డుకొనుట ద్వారా సమస్యల్ని తెచ్చి పెడతాయి. తీవ్రమైన నొప్పితో పేషంట్లు బాధ పడతారు.

పిత్తాశయంలో రాళ్లను గుర్తించాక అది ప్రాథమిక దశలో ఉందా, లేక వ్యాధి తీవ్రం అవుతోందా అన్నది తేల్చుకొంటారు. చాలా ప్రాథమిక దశ అయినప్పుడు మందులతో వాటిని కరిగించేందుకు యత్నిస్తారు. లేని పక్షంలో కొలిసిస్టెక్టమీ అనే ఆపరేషను అవసరం అవుతుంది. పూర్వం కడుపుని కోసి ఈ ఆపరేషను చేయాల్సి వచ్చేది. ఇప్పుడు లాపరోస్కోపీ విధానంలో ఇది చాలా సురక్షితంగా, తేలికగా మారింది. చాలా సార్లు పిత్తాశయాన్ని తొలగించటమే అంతిమ పరిష్కారం అవుతుంది. క్లోమంలో రాళ్లను కరిగించటానికి లిథో ట్రి ప్సీ టెక్నిక్‌లను ఉపయోగిస్తారు. ఆధునిక టెక్నాలజీ సాయంతో దీన్ని సురక్షితంగా తేలిగ్గా పూర్తి చేయవచ్చని గుర్తుంచుకోవాలి. ఇది ఆధునిక టెక్నాలజీ తో కూడిన ఆపరేషన కాబట్టి నిపుణులె%న సర్జన్‌లతో చేయించుకోవటం మేలు.


మానవ శరీరంలో అతి చిన్న భాగాల్లో ఒకటిగా పిత్తాశయంను చెప్పుకోవచ్చు. కడుపులో కుడి వైపున పై భాగంలో ఇది అమరి ఉంటుంది. కాలేయానికి కింది భాగంలో ఉండే సంచీ వంటి భాగం ఇది. ఒక రకంగా చెప్పాలంటే కాలేయానికి అనుసంధానంగా వ్యవహరించే భాగం అనుకోవచ్చు. కాలేయం నుంచి స్రవించే పైత్య రసం తాత్కాలికంగా నిల్వ ఉండే సంచీ వంటి భాగమే పిత్తాశయం. పైత్య రసంలో వాస్తవానికి ఎటువంటి ఎంజైములు ఉండవు. కానీ, జీర్ణక్రియకు సహక రించే కొలెస్టిరాల్, బైలి రుబిన్ అనే పదార్థాలు ఇందులో ఉంటాయి. పైత్య రసం పిత్తాశయంలో ఎక్కువగా నిల్వ ఉన్నప్పుడు కొలిస్టిరాల్‌కానీ, బైలిరుబిన్ కానీ ఎక్కువగా పేరుకొని పోతుంది. అటువంటప్పుడు ఈ పదార్థాలు ఘన రూపంలోకి మారి రాళ్లుగా పరిణామం చెందుతాయి. కొలిస్టిరాల్ కానీ రాళ్లుగా మారితే కొలిస్టిరాల్ రాళ్లు అనీ, బైలిరుబిన్ ఘన పదార్థంగా మారితే పిగ్మెంట్‌రాళ్లు అని వ్యవహరిస్తారు. పైత రసం లో ఇతర పదార్థాల శాతం పెరిగిపోయినా ఇది తలెత్తవచ్చు. కాలేయ వ్యాధులు, రక్త ప్రస రణ వ్యాధులు తలెత్తినప్పుడు కూడా రాళ్లు వస్తుంటాయి. రాళ్లతో నేరుగా వచ్చే ప్రమాదం కంటే ఇతర సమస్యలతో ఇబ్బందులు ఉంటాయి.

# గోళ్ళ ఆరోగ్యమే ... వేళ్ళ అందం

శుభ్రత అనగానే ముందు గుర్తురావాల్సింది చెతులకున్న గోళ్లు. ఎందుకంటే, మనం ఏం తిన్నా ముందు నోట్లోకి వెళ్లాడానికి అస్కారం ఉంది. కాబాట్టి అలాంటి గోళ్లనే మనం నిర్లక్ష్యం చేస్తే, అది అనారోగ్యమని తెలిసినా సరే! ఎప్పటికప్పుడు అనుకుంటూనే మరేం ఫర్వాలేదని బద్ధకించేయడమూ మనకున్న నిత్యమైన అలవాటు. గోళ్ల విషయం లోనే! పైగా గోళ్లను చూసి ఆరోగ్యం ఎలా ఉందో చెప్పేస్తారు వైద్యులు. మరి నఖాల గురించి కొన్ని విషయాలు తెలుసుకుంటే ఆపై జాగ్రత్తలు తీసుకోవడం ఎంత అవసరమో తెలిసిపోతుందిగా!కొందరు రికార్డుల కోసం గోళ్లను పెంచుతుంటారు.అలాంటి వారికి ఇవి చాలా ఉపయోగకరం గోళ్లను పెంచుతారు కాని వారు శుభ్రం పాటించరు అలాంటి వారు క్రింది విధానాలను తెలుసుకోవచ్చు.గోళ్లు కొరుక్కోవడం అనే అలవాటు ఉంటే తక్షణం మానుకోవడం బెటర్!

గోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. ఎన్నో రకాల సూక్ష్మక్రిములు, మట్టి నోట్లోకి వెళ్లేది గోళ్ల ద్వారానే! స్నానం తరువాత కత్తిరించుకుంటే గోళ్లు మెత్తగా ఉండి కత్తిరించడం సులువవుతుంది. లేకుంటే పెళుసుగా ఉండి విరిగిపోతాయి. నెయిల్ పాలిష్ వేసుకోవడం ఓకే! కానీ, అదేపనిగా గోళ్లరంగు మంచిది కాదు. ఎందుకంటే రసాయనాలు నిండిన గోళ్లరంగు నోట్లోకి వెళితే అనేక అనర్థాలకు దారితీస్తుంది. గోళ్లు పగుళ్లు తీసినట్లున్నా, కాంతిహీనంగా ఉన్నాయంటే మన శరీరంలో విటమిన్ ఎ, కేల్షియమ్ లోపించాయని అర్థం. అందుకే విటమిన్ ఎ ఉన్న కేరెట్లు, పళ్లు, ఆకుకూరలు, కేల్షియమ్ మెండుగా ఉన్న పాలు, బాదాములు అధికంగా తీసుకోవాలి. అప్పుడే గోళ్లు గులాబీ రంగులో చూడముచ్చటగా మారేది! కాలకృత్యాలు తీర్చుకున్నాక ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. డబ్బాల మూతలు తీయడానికి గోళ్లను ఉపయోగిస్తున్నారంటే చేతులారా వాటిని పాడుచేస్తున్నట్లే! ఈ

**అలవాటుకు స్వస్తి పలికితే నయం!**



ముఖ్యంగ రాత్రి నిద్రపోయే ముందు చేతులు శుభ్రంగా కడుక్కుని, తుడుచుకున్నాక మాయిశ్చరైజర్ అప్లై చేస్తే చేతులు, గోళ్లు మృదువుగా ఉంటాయి.

సబ్బుల వాడకం సమయంలో జాగ్రత్త పాటించాలి.

శరీరానికే కాదు, నీరు గోళ్లకూ అవసరమే! కాబట్టి, మంచినీళ్లు ఎక్కువగా తాగండి!అహారం తీసుకొనే సమయంలో వాటిని చాలా శుభ్రం చేసుకోవాలి.

నాణ్యమైన నెయిల్‌పాలిష్ వాడితే మంచిది.

నెయిల్ పాలిష్ తీయాలంటే బ్లేడుతో గీకడం కాకుండా నెయిల్ పాలిష్ రిమూవర్ ఉపయోగించాలి.

గోళ్లను పెంచే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

తాజా పోషకాహారం తీసుకుంటే గోళ్లూ ఆరోగ్యంగా ఉంటాయి.

12 విటమిన్ లోపిస్తే గోళ్లు పొడిబారి, నల్లగా మారతాయి. గుడ్లు, పాలు, మాంసం... వంటివాటిలో

12 సమృద్ధిగా వుంటుంది.ఈ జాగ్రత్తలు చాలు! గులాబీ వర్ణంలో మెరిసే సౌందర్యం మీ సొంతమవడానికి! చూపరులను ఇట్టే ఆకట్టుకోవడానికి!

# మాతృత్వపు మధురిమ ఆస్వాదించండి



గర్భధారణ సమయంలో శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకోవడం చాలా సర్వసాధరణం. ఈ మార్పులు ప్రతి మహిళ శరీరంలోనూ ఏర్పడుతాయి. గర్భధారణ సమయంలో మహిళలకు సాధారణ జీవితాన్ని గడపాలని సూచిస్తుంటారు. అయితే గర్భధారణ సమయంలో ప్రమాదకర కార్యకలాపాలు కొన్ని ఉన్నాయి. కాబట్టి గర్భధారణ సమయంలో ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండటం ఉత్తమైన మార్గం. దాని తర్వాత అన్నీ. ఎందుకంటే గర్భధారణ అనేది 9నెలలు మాత్రమే కాబట్టి ఆ 9నెలలు మహిళలకు చాలా విలువె%న సమయంగా భావించాలి. గర్భధారణ సమయంలో ఎటువంటి కార్యకలాపాలు ప్రమాదకరమె%నవో మీకు తెలిసుండకపోవచ్చు. కానీ మనకు తెలసిన కొన్ని కార్యకలాపాలు మాత్రం న్యూట్రీషియన్ ఫుడ్ అధికంగా తీసుకోవాలి. దూర్రపయాణాలు చేయకూ డదు. దగ్గర ప్రయాణలైనా తగు జాగ్రత్తలు తీసుకోవాలి మరియు అధిక బరువులు మోయకూడదు మొదలగునవి. కాబట్టీ మీ గర్భధారణ సమయంలో సురక్షితంగా ఉండటానికి చాలా చాలా లౌకిక విషయాలను తెలుసుకోవల్సిన అవసరం ఉంది. ఉదా: మీకు రాక్ బ్యాండ్ యొక్క సంగీతానికి హాజరు కావడం అనేది గర్భధారణ సమయంలో ప్రమాదకర కార్యకలాపంగా చెప్పవచ్చు. గర్భధారణ సమయంలో అధికంగా వ్యాయామం చేయడంతో హార్ట్ బీట్ పెరుగుతుంది మరియు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా పెంచుతుంది. గర్భధారణ సమయంలో ఉదర భాగంలో వ్యాక్సింగ్ చేయించుకోవడం కూడా మంచిది కాదు. ఇటువంటి కొన్ని చిన్న విషయాలు మీ గర్భధారణ సమయంలో సురక్షితమా కాదా అని గుర్తించేందుకు మరికొన్ని మీకోసం బోల్డ్ స్కై అందిస్తుంది. ఈ రిస్కీ యాక్టివిటీస్ కు గర్భాధారణ సమయంలో దూరంగా ఉండీ ఆరోగ్యాన్ని సురక్షితం చేసుకోండి... ఫర్నీచర్‌ను మార్చకూడదు సాధారణంగా ఇంట్లో వస్తువులు ఫర్నీచర్‌ను ఇక్కడి అక్కడ.. అక్కడవి ఇక్కడ మార్చుతుంటారు. అయితే మీ గర్భధారణ మొదటి సెమిస్టర్ (మొదటి మూడు నెలల్లో) ఇటువంటి రిస్కీ యాక్టివిటీస్ ను నివారించడం చాలా క్షేమం. ఇది మీ మీద ఒత్తిడిని పెంచుతుంది.

**పిల్లలను మోయడం** మీ రెండవ ప్రెగ్నెన్సీ కంటే ముందు మీకు పిల్లలను చూసుకోవల్సిన బాధ్యత ఉంటుంది కాబట్టి, వారు 5కేజీల బరువు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు అతనిని/ఆమెను ఎత్తుకోవడం నివారించడం. లేదంటే మీ వెన్నుకు ఒత్తిడి కలిగించవచ్చు. స్కేటింగ్ వ్యాయామంలో చాలా మంది రోలర్ స్కేటింగ్‌ను ఉపయోగిస్తారు. అయితే మహిళలు గర్భధరించినప్పుడు, ఈ రోలర్ స్కేటింగ్ వ్యాయామాన్ని మానుకోండి. రోలర్ స్కేటింగ్ చేయడానికి మంచి బ్యాలెన్సింగ్ ఉండాలి.స్టీమ్ బాత్‌గర్భధారణ సమయంలో స్టీమ్ బాత్ చేయడం అనేది చెడు ఆలోచన. ఎప్పుడైతే మీ శరీరం వేడి పొందుతుందో, అప్పుడు మీ చర్మని బ్లడ్ సెల్స్ రీడైరెక్ట్ గావింపబడి మీ చర్మాన్ని చల్లబరుస్తుంది.

## నీళ్లు సరిగ్గా తాగడం లేదని తెలిపే డేంజర్ సంకేతాలివే..

*నీళ్లు తాగుతున్నారా ? అంటే బాగా తాగున్నాను అన్న సమాధానమే చాలా మంది చెబుతారు. కానీ.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక బాటిల్ లేదా ఒక లీటర్ కూడా నీళ్లు తాగి ఉండరు. ఇది ఒకరు, ఇద్దరి సమస్య కాదు. చాలా మంది నీళ్లు తాగాలంటే చాలా బద్ధకంగా ఫీలవుతారు. అలాగే నీళ్ల తాగడం అంటే.. ఏదో మెడిసిన్ తాగినట్టు ఫీలవుతుంటారు. కానీ.. నీళ్లు తాగడం చాలా అవసరం. ఎందుకంటే.. మనుషుల శరీరం మూడోవంతు నీటితోనే నిర్మాణమై ఉంటుంది. కాబట్టి నీళ్లు సరిగా అందకపోతే.. శరీరంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. 10 రోజుల్లో ఎఫెక్టివ్ గా బరువు తగ్గించే వాటర్ డైట్ శరీరంలోని ప్రతి భాగం, ప్రతి చిన్న అవయవం, టిష్యూ, కణం అన్నీ కూడా నీటిపై ఆధారపడి ఉంటాయి. శరీరానికి సరిపడా నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఫ్లూయిడ్స్ స్థాయి బ్యాలెన్స్ గా ఉంటుంది.*

*బాడీ టెంపరేచర్ రెగ్యులేట్ అవుతుంది. మలినాలు బయటకు వెళ్లడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అంతే చర్మం ప్రకాశవంతంగా కనిపించడానికి కూడా నీళ్లు తాగడం తప్పనిసరి. రైస్ వాట్‌తో మైండ్ బ్లోయింగ్ బెన్ఫిట్స్ అయితే శరీరానికి కావాల్సిన స్థాయిలో నీళ్లు అందకపోతే.. శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయి.*


# చిత్రభాను

## బాలయ్య తండ్రిలాంటి వారు: నయన్

బాలక ృష?తో మూడు చిత్రాల్లో కలిసి నటించిన నయనతార ఆయనతో తనకు ఉన్న బంధంపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... "బాలయ్యను అంతా సహ నటుడు, హీరోగానే చూస్తారు. కానీ, నేను మాత్రం ఆయన్ను తండ్రిలా భావిస్తాను. ఆయన్ను చూడగానే దణ?ం పెట్టాలనిపిస్తుంది. ఆయన ఎంతో సౌమ్యుడు. ఆయనతో ఇప్పటి వరకు మూడు సినిమాలు చేశాను. కానీ, ఇప్పటి వరకు నాకు ఆయన నుంచి ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ఆయన నన్ను ఎంతో జాగ్రత్తగా, తండ్రిలా చూసుకుంటారు. అందుకే ఆయన్ని నేను మా సొంత కుటుంబ సభ్యుడిగా భావిస్తాను. ఆయనతో నటించడానికి నేనెప్పుడూ సిద్ధమే" అని అంది. నయన్, బాలక ృష? జంటగా 'సింహా, శ్రీరామరాజ్యం' సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. మరోసారి వీరిద్దరు 'జైసింహా'తో జతకట్టారు. ఈ సినిమా జనవరి 12న విడుదల కానుంది.



## అందగత్తెలు ఓవైపున్నా.. నేనైతే పవన్‌నే ఎంచుకుంటా: వర్మ



వివాదాలకు మారుపేరైన రామ్‌గోపాల్ వర్మ ఎప్పుడు ఎవరిని విమర్శిస్తాడో, పొగడ్తలతో ముంచెత్తుతాడో ఆయనకే అర్థంకాదు. గతంలో పవన్ కల్యాణ్‌పై కీలక వ్యాఖ్యలు చేసి అభిమానుల ఆగ్రహానికి వర్మ గురయ్యారు. పవన్ విషయంలో గత కొంత కాలంగా వర్మ పాజిటివ్ కామెంట్లు చేస్తున్నారు. తాజాగా జనసేనానిపై మరోసారి ఫేస్‌బుక్ వేదికగా ప్రశంసల వర్షం కురిపించాడు. పవన్ ముందు పుట్టాడా? ఎమోషన్ ముందు పుట్టిందా? అనేది చెట్టు ముందా?, కోడి ముందా? గుడ్డు ముందా? అనే ప్రశ్నలకు సమాధానం చెబుతానని పేర్కొన్నాడు. పవన్ కల్యాణ్ ముందు పుట్టి ఇప్పుడు మనందరికీ ఎమోషన్స్ నేర్పుతున్నాడని, 'హ్యాట్సాప్ పీకే' అని పోస్ట్ చేశాడు. గత జన్మలో కూడా ఇలాంటి యాటిట్యూడ్ ఉన్న వ్యక్తిని తాను చూడలేదని, రజినీకాంత్, అమితాబ్ బచ్చన్‌లు కూడా పవన్ ముందు దిగదిడుపేనని పేర్కొన్నారు. బ్రూస్‌లీకి పవన్ మొగుడులా ఉన్నాడని వ్యాఖ్యానించారు. తాను స్వలింగ సంపర్కుడిని కాదనే విషయం ప్రపంచం మొత్తానికి తెలుసని, ప్రపంచంలోని అమ్మాయిలందరినీ ఒకవైపు పెట్టి, అజ్ఞాతవాసి సినిమా పోస్టర్‌లో ఉన్న పవన్‌ను మరో పక్కన పెడితే తాను పవన్‌నే ఎంపిక చేసుకుంటానని రాశాడు

## స్టార్ కొడుకుతో రొమాన్స్..

సినిమా పరిశ్రమలో అందాలతార దిశాపటానీ చేసిన చిత్రాలు తక్కువే కాని. ఆమెకు ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. సోషల్ మీడియాలో ఆమె వ్యవహారం గత కొద్దికాలంగా మంటపుట్టిస్తున్నది. తాజాగా దిశాపటానీ పోస్ట్ చేసిన ఓ ఫోటో ఇంటర్నెట్‌లో దుమారం రేపుతున్నది. అదేంటో మీరే చూడండి.. దిశాపటానీ ప్రస్తుతం తన బాయ్‌ఫ్రెండ్ టైగర్ ష్రాఫ్‌తో విదేశాల్లో విహారయాత్రకు వెళ్లింది. అయితే వారు ఎక్కడికి వెళ్లారనే విషయం మాత్రం గోప్యంగా ఉంచారు. దిశా పటానీ ఒడిలో టైగర్ ష్రాఫ్ న్యూ ఇయర్ వేడుకల కోసం వారు ఇటీవల మరో దేశానికి వెళ్లూ ముంబై ఎయిర్‌పోర్ట్‌లో మీడియా కంటపడ్డారు. ముంబై



ఎయిర్‌పోర్ట్‌లో దిశా పటానీ ఒడిలో కూర్చొని ఉండగా మీడియా వారిని కెమెరాలో బంధించారు. 5 గంటల్లో 5 లక్షల లైక్స్ ఓ రహస్య ప్రదేశంలోని సముద్ర తీరంలో బికినీలో సేద తీరుతున్న దిశాపటానీ ఫొటో ప్రస్తుతం ఇన్స్‌టాగ్రామ్‌లో హల్‌చల్ చేస్తున్నది. కేవలం 5 గంటల్లోనే 5 లక్షల లైక్స్ రావడం విశేషం. భాగీ2 చిత్రంలో టైగర్‌తో ఇక దిశా పటానీ సినిమా కెరీర్ విషయానికి వస్తే ఆహ్మద్ ఖాన్ రూపొందిస్తున్న భాగీ2 చిత్రంలో బాయ్‌ఫ్రెండ్ టైగర్ ష్రాఫ్‌తో నటిస్తున్నది. ఈ చిత్రంలో మనోజ్ బాజ్‌పేయ్, ప్రతీక్ బబ్బర్ కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ సినిమా 2018 ఏప్రిల్ 27న రిలీజ్ కానున్నది.

## నాకు తెలియకుండానే నా పెళ్లికార్డులు..

విలక్షణ నటుడు కమల్ హాసన్ కూతురుగా సినీ పరిశ్రమలోకి ప్రవేశించిన శ్రుతిహాసన్ తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకొన్నది. తమిళ, తెలుగు, హిందీ చిత్రాల్లో తనదైన నటనతో రాణించింది. తాజాగా కొంత సినిమాలకు దూరంగా ఉంటున్నట్టు కనిపిస్తున్నది. అంతేకాకుండా బాయ్‌ఫ్రెండ్ మైఖేల్ కోర్సలేతో పెళ్లి అంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో శ్రుతిహాసన్ తాజాగా ఓ మీడియాకు ఇంటర్వ్యూ వెల్లడించింది. పలు విషయాలపై ఆమె ఏమన్నారంటే.. సినీ కుటుంబ నేపథ్యం నుంచి చిత్ర పరిశ్రమలోకి రావడం కారణంగా నాకు వ్యక్తిగత జీవితమంటూ లేకపోయింది. సినీ తారగా నా జీవితం పబ్లిక్‌గా మారింది. అది నాకు విసుగు తెప్పించే అంశం. ఇతరుల వ్యక్తిగత జీవితంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే ప్రయత్నం మరొకరు చేయకుంటే బాగుండేది అనిపిస్తున్నది. ఎన్నో రూమర్లు స ృష్టించారు. నా జీవితానికి మరొకరి పేరు చేర్చి ఎన్నో రూమర్లు స ృష్టించారు. వారు అలా ఆనంద పడితే ఏం చేయలేని పరిస్థితి. వారి అలా ఆనంద పడితే ఏం చేయగలం చెప్పండి. అఫైర్లు, పెళ్లి అంటూ రాతలు అఫైర్లు, పెళ్లి అంటూ నానా రకాలుగా వార్తలు రాస్తున్నారు. నాకు తెలియకుండా నా పెళ్లి డిసైడ్ చేస్తున్నారు. నాకు తెలియకుండా పెళ్లికార్డులు కొట్టించి పంపేలా ఉన్నారు.



## సుధీర్‌బాబు మరో ప్రేమకథా చిత్రం.. 'సమ్మోహనం'?



సుధీర్‌బాబు హీరోగా మోహన్‌క ృష? ఇంద్రగంటి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక క ృష?ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఇటీవలే తొలి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. బాలీవుడ్ భామ అదితీరావు హైదరీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ సినిమా టైటిల్‌పై గత కొద్దిరోజులుగా అనేక వార్తలు వినిపిస్తున్నాయి. సినిమా టైటిల్‌ను ఖరారు చేసేశారని, 'సమ్మోహనం' అనే టైటిల్‌ను ఫైనల్ చేశారని అన్నారు. అయితే సినిమా టైటిల్‌ను ఇంకా ఖరారు చేయలేదని, సంక్రాంతి తర్వాత వెల్లడిస్తామని నిర్మాత శివలెంక క ృష?ప్రసాద్ చెప్పారు. సినిమా తొలి షెడ్యూల్ పూర్తిచేసుకున్న సందఠరేగా చిత్ర యూనిట్ మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందఠరేగా నిర్మాత మాట్లాడుతూ.. 'డిసెంబర్ 11 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్ చేశాం. హీరో ఇంటికి సంబంధించిన కీలక సన్నివేశాలను తెరకెక్కించాం. ఆర్ట్ డైరక్టర్ రవీందర్ రూపుదిద్దిన హీరో హౌస్ సెట్ చాలా స్పెషల్‌గా ఉంటుంది. ఈ సన్నివేశాల్లో ఆ సెట్ ప్రత్యేకంగా కనిపిస్తుంది. జనవరి 1 నుంచి రెండో షెడ్యూల్ ప్రారంభిస్తాం. అది కూడా భాగ్యనగరంలోనే ఉంటుంది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. సంక్రాంతి తర్వాత టైటిల్ ప్రకటిస్తాం. మే నెలలో చిత్రాన్ని విడుదల చేస్తాం' అని అన్నారు. దర్శకుడు మోహనక ృష? ఇంద్రగంటి మాట్లాడుతూ.. 'రొమాన్స్, హాస్యం సమ్మిళితమైన కథ ఇది. ఈ సినిమాలో హీరో చిల్డ్రన్ బుక్స్ ఇలస్ట్రేటర్‌గా నటిస్తున్నారు. అనూహ్యమైన కథాంశంతో ఆద్యంతం వినోదాత్మకంగా నడిచే ఒక కొత్త తరం ప్రేమకథా చిత్రమిది. పి.జి.విందా ఫొటోగ్రఫీ హైలైట్ అవుతుంది' అని చెప్పారు. ఈ చిత్రంలో నరేశ్, తనికెళ్ల భరణి, నందు, రాహుల్ రామక ృష?, పవిత్ర లోకేష్, కాదంబరి కిరణ్, హరితేజ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు.













# KALYANI MESS

8125561847 / 9848561847

**SPECIAL DHAMAKA OFFERS**

OFFER VALID ON 31ST DEC AND 1ST JAN Only Parcles

KALYANI MESS SPECIAL BIRYANI'S
(BUY ANY BIRYANI GET 250ml Drink Free)

BIRYANI'S :
(Bill Above 500rs and Get 500ml Drink Free)

| | |
|---|---|
| CHICKEN DUM BIRYANI | : 170/- |
| CHICKEN FRY BIRYANI | : 190/- |
| PRAWNS BIRYANI | : 200/- |
| MUTTON FRY BIRYANI | : 200/- |
| MOGHLAI CHICKEN BIRYANI | : 240/- |
| CHICKEN TIKKA BIRYANI | : 240/- |
| LOLLIPOP BIRYANI | : 270/- |
| FISH BIRYANI | : 230/- |

CURRIES & FRY'S

| | |
|---|---|
| GONGURA CHICKEN | : 140/- |
| KOTHMIR CHICKEN | : 140/- |
| CHICKEN ROAST | : 140/- |
| LIVER FRY | : 140 |
| MUTTON CURRY / FRY | : 200/- |
| PRAWNS CURRY / FRY | : 200/- |
| GONGURA PRAWNS | : 200/- |

10% Discount on all Items

Plot No. 5, D.No. 1-113-40, Sector 12, MVP Colony, VSP - 530 017




























Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com